TJ99 NEWS
అనుక్షణం జనం కోసం

WWW.TELUGUJYOTHIDAILY. IN
www.epaperteluguj yothidaily. in

PRGI NO TGTEL/25/A2223

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

విలేకరులు కావలెను
ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ..
అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న
తెలుగు జ్యోతి న్యూస్ తెలుగు
నపత్రికలో పనిచేయుటకు అనుభవం,
ఆసక్తి గల వారికి అవకాశం కలదు.
కలిగినవారు సంప్రంచగలరు
సెల్ : 97009 59506

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 126 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | బుధవారం 16 సెప్టెంబర్ 2026 | పేజీలు : 6 | వెల : 4-00

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM

పరస్పర సున్నితత్వం పాటించాలి

- జిన్‌పింగ్‌తో భేటీలో భారత్ ఆందోళనలు ప్రస్తావించిన ప్రధాని మోదీ
- బ్రిక్స్ సదస్సులో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో ప్రధాని మోదీ భేటీ
- పరస్పర గౌరవం, ప్రయోజనం, సున్నితత్వం అవసరమని మోదీ స్పష్టీకరణ
- భారత్ ఆందోళనలను జిన్‌పింగ్ దృష్టికి తీసుకెళ్లిన ప్రధానమంత్రి
- శత్రువులుగా కాదు, భాగస్వాములుగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు చైనా వెల్లడి

యూపీఐపై వడ్డన!

- ఉచిత లావాదేవీల విధానానికి కేంద్రం చెల్లుచీటీ.. వ్యాపారులపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ విధింపు
- వ్యక్తుల నుంచి వ్యాపారులకు రూ. 2 వేలకుపైగా యూపీఐ చెల్లింపులపై 0.4 శాతం చార్జీ
- రూ. 75 వేలు మించిన యూపీఐ చెల్లింపులపై ఎండీఆర్ గరిష్ఠంగా రూ. 300గా ఖరారు
- రైల్వే, టెలికం, బీమా, ఇంధన రంగాలకు రూ. 2 వేలకుపైగా జరిపే చెల్లింపులపై రూ. 5 చార్జీ
- వ్యక్తుల మధ్య జరిగే యూపీఐ లావాదేవీలు, చిరు వ్యాపారులకు మాత్రం ఉచితం
- ఎండీఆర్‌ను కస్టమర్ల నుంచి వసూలు చేయరాదని.. వ్యాపారులే భరించాలని స్పష్టీకరణ
- అక్టోబర్ 15 నుంచి అమల్లోకి.. కేంద్ర ఆర్థిక శాఖ నోటిఫికేషన్

22-ఏ నిషేధిత భూముల జాబితాపై
ప్రభుత్వం కసరత్తు

- నేడు అసెంబ్లీలో చర్చించేందుకు సిద్ధం
- అందుబాటులో ఉన్న మంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం
- అసెంబ్లీలో కొనసాగనున్న చర్చలో 22ఏపై స్పష్టత ఇచ్చేందుకు సీఎం సిద్ధమైన్నట్లు తెలుస్తోంది.
- భూముల రిజిస్ట్రేషన్ల విషయంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలపైనా సమాలోచనలు చేసినట్లు సమాచారం

హైదరాబాద్

22-ఏ నిషేధిత భూముల జాబితాపై తెలంగాణ ప్రభుత్వం కీలక కసరత్తు చేస్తోంది. రేపు అసెంబ్లీలో 22-ఏ భూముల అంశంపై సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమాధానం ఇవ్వనున్నందున సీఎం పలువురు మంత్రులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ ఎంసీహెచ్‌ఆర్డీ క్యాంపు కార్యాలయంలో జరుగుతున్న ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, వివేక్ వెంకటస్వామి హాజరయ్యారు. 22-ఏ జాబితాలో ఉన్న భూముల విషయంలో ప్రజలు, భూయజమానులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమావేశంలో ప్రధానంగా చర్చించిన్నట్లు తెలుస్తోంది. నిషేధిత జాబితాలో ఉన్న భూములను పరిశీలించి అర్హమైన భూములను జాబితా నుంచి తొలగించడం, సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించే - మిగతా 7లో

పాక్‌కు ఇలాంటి జిమ్మిక్కులు కొత్తేం కాదు

- మసూద్ అజర్ రివార్డ్‌పై భారత్?
- జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజర్‌పై రూ.70 లక్షల బహుమతి ప్రకటించిన పాక్
- ఇలాంటి ప్రకటనలు గతంలోనూ చూశామన్న భారత్
- ఉగ్రవాదంపై పాక్ కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టీకరణ

మోదీ మళ్లీ రాజీపడ్డారు

- అమెరికా ఒత్తిడికి లొంగిపోయారు
- యూపీఐ ఛార్జీలపై కాంగ్రెస్ ఫైర్
- యూపీఐ చార్జీల విషయంలో కేంద్రంపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు
- రూ.2 వేల వరకు యూపీఐ లావాదేవీలకే ఫీజు మినహాయింపు ఎందుకని ఖర్గే ప్రశ్న
- అమెరికా ఒత్తిడికి మోదీ తలొగ్గరన్న రాహుల్

22ఏ అక్రమాలపై న్యాయ విచారణ జరపాలి

- కేవలం 'సారీ'తో సరిపెట్టిన రెవెన్యూ మంత్రి : కేటీఆర్
- 30 శాతం కమీషన్ల కోసం చిల్లర ప్రయత్నాలు మానుకోవాలి
- ధరణి రక్షణ కవచం.. ఇప్పుడు 'భూభారతి కాదు..
- భూ హారతి' అసైన్డ్ భూములపై ఇచ్చిన హామీ మేరకు ఎస్సీ, ఎస్టీలకు యాజమాన్య హక్కులు కల్పించాలి
- అసైన్డ్ భూములపై హామీ నిలబెట్టుకోవాలి.

ఆ భవనాల పునరుద్ధరణకు
సాయం చేయండి

- ప్రిన్స్ ఆగా ఖాన్-5ను కోరిన సీఎం
- ఆగా ఖాన్ ఫౌండేషన్‌పై అత్యంత గౌరవం ఉంది
- వీరి ఆధ్వర్యంలోనే మండలి భవనం పునరుద్ధరించినట్లు వివరణ
- సిటీ కాలేజ్, ఉస్మానియా ఆసుపత్రి భవనాల పునరుద్ధరణకు సాయం
- 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నాం
- మూసీ నది పునరుజ్జీవం కోసం ప్రణాళికలు

హైదరాబాద్

మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్న సిటీ కాలేజ్, ఉస్మానియా ఆసుపత్రి భవనాల పునరుద్ధరణకు సహకరించాలని అగాఖాన్ ఫౌండేషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. హైదరాబాద్ తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ప్రిన్స్ రహీమ్ అగాఖాన్-5తో సీఎం సమావేశం అయ్యారు. అగాఖాన్ ఫౌండేషన్‌పై అత్యంత గౌరవం ఉందన్న రేవంత్ రెడ్డి కుతుబ్ షాహీ టూంబ్స్ వంటి వారసత్వ సంపద పునరుద్ధరణలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. అగాఖాన్ ఫౌండేషన్ సహకారంతో ఇటీవలే శాసనమండలి భవనాన్ని పునరుద్ధరించుకున్నామని గుర్తు చేసుకున్నారు. ఉస్మానియా ఆసుపత్రి కోసం గోషామహల్‌లో కొత్త భవనాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. - మిగతా 7లో

మనం ఇంకా సిద్ధం కాలేదు.. ఏఐ అభివృద్ధి వేగాన్ని తగ్గించాలి

- బిల్ గేట్స్ అనూహ్య వ్యాఖ్యలు
- ఏఐ వృద్ధి నియంత్రణ అవసరమని పిలుపునిచ్చిన బిల్ గేట్స్
- ఇంతటి భారీ మార్పుకు మనం సిద్ధంగా లేమని వ్యాఖ్య
- సైబర్ దాడుల ముప్పు పొంచి ఉందని హెచ్చరిక
- ఏఐపై ఆందోళన వ్యక్తం చేసిన ఎలాన్ మస్క్, శామ్ ఆల్ట్‌మన్
- సమానత్వం కోసం ఏఐపై 1 బిలియన్ డాలర్లు కేటాయించిన గేట్స్ ఫౌండేషన్

అంతరిక్షంలో అమెరికా ఆయుధాలు.. తీవ్రంగా స్పందించిన చైనా

- అంతరిక్షంలో ఆయుధాలు మోహరించడంపై అమెరికాను తీవ్రంగా విమర్శించిన చైనా
- తమ వద్ద కక్ష్యలో ఆయుధాలు ఉన్నాయని అమెరికా అంగీకరించిన నేపథ్యంలో ఈ పరిణామం
- అంతరిక్షంలో సైనిక కార్యకలాపాలు ఆపాలని వాషింగ్టన్‌కు బీజింగ్ డిమాండ్
- స్పేస్‌లో ఆయుధ పోటీని తాము వ్యతిరేకిస్తున్నామని చైనా విదేశాంగ శాఖ స్పష్టం
- చైనా, రష్యాలు కూడా అంతరిక్ష ఆయుధాలను అభివృద్ధి చేస్తున్నాయని ఆందోళన

గాజులరామారంలో తెలంగాణ అంకాపూర్ రుచులు హోటల్ గ్రాండ్ ఓపెనింగ్.

తెలుగు జ్యోతి సెప్టెంబర్ 15 గాజులరామారం, హైదరాబాద్: నగరంలోని బాలాజీ లేఅవుట్, గాజులరామారంలో "తెలంగాణ అంకాపూర్ రుచులు" నూతనంగా ప్రారంభమైంది. యజమాని విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ రెస్టారెంట్‌లో తెలంగాణ సంప్రదాయ వంటకాలతో పాటు వివిధ రకాల రుచికరమైన కర్రీలు, బిర్యానీలు, పులావ్‌లను అందుబాటులోకి తీసుకువచ్చారు. తెలంగాణ ప్రత్యేకతను ప్రతిబింబించేలా తయారు చేసే వెజ్, నాన్‌వెజ్ వంటకాలు ఇక్కడి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఇంటి వంట రుచిని తలపించేలా నాణ్యమైన పదార్థాలతో, రుచికి ప్రాధాన్యతనిస్తూ వంటకాలను తయారు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ముఖ్యంగా కర్రీలు, బిర్యానీలు, పులావ్‌లకు మంచి రుచి ఉండేలా ప్రత్యేక శ్రద్ధ

తీసుకుంటున్నారు.బాలాజీ లేఅవుట్, గాజులరామారం పరిసర ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఈ రెస్టారెంట్‌ను ఏర్పాటు చేశారు. కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేయడానికి, స్నేహితులతో కలిసి రుచికరమైన వంటకాలను ఆస్వాదించడానికి ఇది మంచి ఎంపికగా నిలవనుంది. తెలంగాణ వంటకాల ప్రత్యేక రుచిని ఆస్వాదించాలనుకునే సమీప ప్రాంతాల ప్రజలు "తెలంగాణ అంకాపూర్ రుచులు"ను ఒకసారి సందర్శించాలని నిర్వాహకులు కోరుతున్నారు.

తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శిగా డా. చెంబెటి మృత్యుంజయరావు

బిబీసీల హక్కులు, సంక్షేమం కోసం మరింత క్రియాశీలకంగా పనిచేస్తా: డా. మృత్యుంజయరావు

జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ చెంబెటి మృత్యుంజయరావును నియమించింది. ఈ మేరకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య సెప్టెంబర్ 13న నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

తెలంగాణలో బీసీల సంక్షేమం, హక్కులు, సామాజిక న్యాయం కోసం డా. చెంబెటి మృత్యుంజయరావు మరింత క్రియాశీలకంగా పనిచేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆకాంక్షించింది. రాష్ట్రంలోని బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు వారి హక్కుల సాధనకు కృషి చేయాల్సిన బాధ్యతను ఆయనపై ఉంచింది.

ఈ సందర్భంగా డా. చెంబెటి మృత్యుంజయరావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన ఆర్. కృష్ణయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్. కృష్ణయ్య జన్మదినం సందర్భంగా తనకు ఈ కీలక బాధ్యతలు అప్పగించడం ఎంతో ఆనందంగా, గౌరవంగా భావిస్తున్నానని అన్నారు.తెలంగాణలో బీసీల సామాజిక, ఆర్థిక, విద్యా, రాజకీయ అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని డా. మృత్యుంజయరావు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంక్షేమ సంఘాన్ని మరింత బలోపేతం చేసి, బీసీల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు.

తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ బీసీల హక్కులు, సంక్షేమం, సామాజిక న్యాయం కోసం నిరంతరం పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. బీసీ సంఘాలు, నాయకులు,కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ రాష్ట్రవ్యాప్తంగా సంఘాన్ని మరింత బలోపేతం చేయడమే తన లక్ష్యమని తెలిపారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆర్ కృష్ణయ్య కుమారుడు డా. ర్యాగ అరుణ్ కుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్. నేషనల్ బిసి వెల్ఫేర్ అసోసియేషన్,పాటుపలువురుబిసిసంఘాలనాయకులు,ప్రతినిధులు పాల్గొని ఆయనకు అభినందనలు తెలిపారు. నూతన బాధ్యతల్లోడా.మృత్యుంజయరావు విజయవంతంగా కొనసాగాలని వారు ఆకాంక్షించారు

సంగారెడ్డిలో తూర్పు జగ్గారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు.

దిసిసి అధ్యక్షురాలు తూర్పు నిర్మల జగ్గారెడ్డి పాల్గొన్నారు.
తూర్పు భరత్ సాయిరెడ్డి ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు.

తెలుగు జ్యోతి దినపత్రిక సెప్టెంబర్ 14 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి పట్టణ న్యూస్, రామ్ మందిర్ వినాయక మండపం, వివేకానంద యూత్ అసోసియేషన్, చైతన్య యువజన సంఘం,(ఐ బి)యూత్ కాంగ్రెస్ మండపం భరత్ సాయి రెడ్డి యూత్ ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమం లో పాల్గొన్న తూర్పు జగ్గారెడ్డి కుటుంబ సభ్యులు.వేడుకల్లో పాల్గొన్న జయ రెడ్డి, గుణ చైతన్య రెడ్డి దంపతులు, కాబోయే వధూవరులు భరత్ సాయి రెడ్డి, పాలక్ పటేల్, తూర్పు నిర్మల జగ్గారెడ్డి ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. వినాయక చవితి సందర్భంగా సంగారెడ్డి పట్టణంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని పలు వినాయక మండపాల్లో ఏర్పాటుచేసిన తొలిరోజు పూజా కార్యక్రమాల్లో ఆయన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

వేడుకల్లో భాగంగా తొలుత రామ్ నగర్ లోని రామ్ మందిర్ వద్ద పూజ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. తూర్పు జగ్గారెడ్డి స్వయంగా భజన చేస్తూ భక్తులతో కలిసి విధుల గుండా ఊరేగింపుగా బ్రాహ్మణవాడకు చేరుకున్నారు. అక్కడి నుంచి మట్టి గణపతి విగ్రహాన్ని తీసుకువచ్చి రామ్ మందిలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో ప్రతిష్టించారు. అనంతరం వివేకనంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, జగ్గారెడ్డి కుమారుడు భరత్ సాయిరెడ్డి పర్యవేక్షణలో గంజి మైదాన్ లో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో జగ్గారెడ్డి కుమార్తె జయ రెడ్డి, అల్లుడు గుణ చైతన్య రెడ్డి తొలి పూజల్లో పాల్గొన్నారు. రామ్ మందిర్ యువసేన సభ్యుడు(దత్తు) భరత్ సాయిరెడ్డి ఆధ్వర్యంలో వినాయక మండపంలో జరిగిన ప్రత్యేక పూజల్లోనూ తూర్పు జగ్గారెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. సంగారెడ్డి టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్ గౌడ్ అధ్యక్షతన చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో పాత బస్టాండ్ ఏరియాలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన వినాయక మండపంలో కూడా కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుడు కూన సంతోష్ ఆధ్వర్యంలో (ఐబి చౌరస్తా వద్ద) ఏర్పాటుచేసిన వినాయక మండపంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బైపాస్ రోడ్డు లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద తూర్పు భరత్ సాయిరెడ్డి యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో తూర్పు భరత్ సాయిరెడ్డి, ఆయనకు కాబోయే సతీమణి పాలక్ పటేల్ ఆధ్వర్యంలో తొలి రోజు పూజలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తూర్పు జగ్గారెడ్డి సంగారెడ్డి మాజీ శాసనసభ్యులు మాట్లాడుతూ సంగారెడ్డి ప్రజలకు, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. విగ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తూర్పు జగ్గారెడ్డి కుటుంబ సభ్యులు, డిసిసి అధ్యక్షురాలు తూర్పు నిర్మల జగ్గారెడ్డి, తూర్పు భరత్ సాయి రెడ్డి ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు, స్నేహితులు, బంధువులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సంగారెడ్డి పట్టణ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవలో కొండూరు హరినారాయణరెడ్డికి జీవితకాల సాఫల్య పురస్కారం

బిదాదాపు 6 వేల వివాహాల నిర్వహణకు గోల్డెన్ స్టార్ వరల్డ్ రికార్డ్స్ గుర్తింపు

హైదరాబాద్ సెప్టెంబర్ 15(తెలుగు జ్యోతి ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లాకు చెందిన ప్రముఖ సామాజిక సేవకుడు కొండూరు హరినారాయణరెడ్డికి సామాజిక సేవా రంగంలో విశేష కృషికి జీవితకాల సాఫల్య పురస్కారం లభించింది. ఐదు దశాబ్దాలకు పైగా సమాజ సేవలో కొనసాగుతున్న ఆయన సేవలను గుర్తించిన గోల్డెన్ స్టార్ వరల్డ్ రికార్డ్స్ ఫోరం ఈ పురస్కారాన్ని అందజేసింది.కొండూరు సుభారెడ్డి కుమారుడైన కొండూరు హరినారాయణరెడ్డి 1942 జూలై 1న జన్మించారు. చిన్ననాటి నుంచే సమాజ సేవపై ఆసక్తిని పెంచుకున్న ఆయన విద్యాభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, దేవాలయాలు, మత సంస్థలకు సహకారం, అణగారిన వర్గాల అభ్యున్నతి తదితర సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ వచ్చారు.సామాజిక సేవలో భాగంగా ఆయన దాదాపు 6,000 వివాహాలను నిర్వహించడం విశేషంగా నిలిచింది. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు వివాహాలు నిర్వహించడంలో సహకరించడంతో పాటు, అనేక సామాజిక సంక్షేమ కార్యక్రమాల ద్వారా వేలాది మందికి అండగా నిలిచినట్లు గోల్డెన్ స్టార్ వరల్డ్ రికార్డ్స్ ఫోరం పేర్కొంది.విద్యను ప్రోత్సహించడంలోనూ, ఆధ్యాత్మిక సంస్థల నిర్మాణంమరియునిర్వహణకుతోడ్పాటునుసందించడంలోనూ హరినారాయణరెడ్డి చేసిన సేవలుప్రశంసనీయమని తెలిపింది. ప్రజా సంక్షేమం, సామాజిక అభ్యున్నతికి ఆయన చేసిన దీర్ఘకాలిక సేవలను పరిగణనలోకి తీసుకుని జీవితకాల సాఫల్య పురస్కారాన్ని రికార్డుల్లో నమోదు చేసినట్లు సర్టిఫికేట్‌లో పేర్కొన్నారు. గోల్డెన్ స్టార్ వరల్డ్ రికార్డ్స్ ఫోరం అధ్యక్షుడు డా. జేవియర్, కార్యదర్శి క్రిస్టోఫర్ ఆధ్వర్యంలో ఈ గుర్తింపు నమోదైంది. ఫోరం కోఆర్డినేటర్ శ్రీకాంత్, బింగి నాగేందర్ గౌడ్, ఆదర్శ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుసుమ భోగరాజుతదిత రులుఈసందర్భం గాహరినారా యణరెడ్డిని అభినందించారు. సామాజిక సేవకు జీవితాన్ని అంకితం చేసిన ఆయనకు లభించిన ఈ గుర్తింపు పలువురికి స్ఫూర్తిదాయకమని వారు పేర్కొన్నారు.

తొట్టెల కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్.

తెలుగు జ్యోతి దినపత్రిక సెప్టెంబర్ 15 సంగారెడ్డి జిల్లా స్టాఫ్ రిపోర్టర్.

సంగారెడ్డి జిల్లా, సదాశివపేట పట్టణం సిద్దాపురం కాలనీలో, పెద్ద గొల్ల ఆంజనేయులు బి ఆర్ ఎస్ పార్టీ సదాశివపేట మండల పార్టీ అధ్యక్షులు వారి కుమార్తె, శ్రావణి అల్లుడు, సందీప్ ల కుమారుడి తొట్టెల కార్యక్రమంలో, సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారిని ఆశీర్వదించి ఆ చిన్నారి ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. భగవంతుడి ఆశీస్సులు ఈ చిన్నారి పైన వీరి కుటుంబ సభ్యుల పైన ఉండాలని కోరుకున్నారు. చిన్నారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని భగవంతుని కోరినారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తో పాటు, కాసాల బుచ్చిరెడ్డి సి డి సి మాజీ చైర్మన్, డీ, ప్రేమానందం ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిషన్ మాజీ డైరెక్టర్, పెద్ద గొల్ల మల్లమ్మ సదాశిపేట మండల ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షురాలు, పెద్ద గొల్ల ఆంజనేయులు బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, సంగారెడ్డి పట్టణ కౌన్సిలర్ వంశీ, పెద్ద గొల్ల అనంత రాములు,కల్వకుంట పాండు, మరియు కుటుంబ సభ్యులు, బంధువులు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

సీ ఎం ఆర్ ఎఫ్, చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి.

తెలుగు జ్యోతి దినపత్రిక సెప్టెంబర్ 14 సంగారెడ్డి జిల్లా స్టాఫ్ రిపోర్టర్.

సంగారెడ్డి జిల్లా, నారాయణఖేడ్ నియోజకవర్గం, కల్హేర్ మండల కేంద్రానికి చెందిన ,అల్లాపురం సాయిలు వారి ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 17000 / చెక్కును లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ సర్పంచ్ బాలయ్య, మాజీ ఉపసర్పంచ్ సాయిలు, మాజీ ఎంపీటీసీ సంగప్ప, వార్డు సభ్యులు బాలయ్య, నాయకులు నరసింహ గౌడ్, హనుమంతరావు, పండరి, సాయి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో అచ్చం నాయుడు ని,రామ్మోహన్ నాయుడుని వాళ్ళు చేస్తున్న అవినీతిని విమర్శించే దమ్ముందా నీకు లేదా "ధర్మాన "

మీ అందరూ ఒకే ఫ్యామిలీ కాదా.....
ధర్మాన సోదరుల మేనల్లుడు ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ కాదా...
ధర్మాన అన్నదమ్ములు వైసీపీలో ఉన్నమాట వాస్తవం కాదా..
బంధుత్వం వేరు.. రాజకీయ బంధం వేరు
తమ్మినేనిపై విమర్శలకు పార్టీ వేదికను వాడటం సరికాదు
వైసీపీ యువనేత తమ్మినేని చిరంజీవి నాగ్
రక్తసంబంధం వేరు..రాజకీయ సంబంధం వేరు..
కుటుంబ బంధుత్వం వేరు..రాజకీయ ప్రయాణం వేరు

తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం

స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేయాల్సిన సమావేశాన్ని సీనియర్ నాయకుడు తమ్మినేని సీతారాంపై రాజకీయ విమర్శలు చేయడానికి ఉపయోగించడం బాధాకరమని వైసీపీ యువ నాయకుడు తమ్మినేని సీతారాం తనయుడు చిరంజీవి నాగ్ అన్నారు.సోమవారం తన నివాసంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ శనివారం ఆముదాలవలసలో జరిగిన వైసీపీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. చింతాడ రవికుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి జిల్లా ప్రత్యేక పరిశీలకుడు బూడి ముత్యాలనాయుడు, పార్లమెంటరీ పార్టీ పరిశీలకుడు కుంబా రవిబాబు, జిల్లా పార్టీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు తదితర ముఖ్య నాయకులు హాజరయ్యారని స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీని ఎలా సిద్ధం చేయాలి, కేడర్‌ను ఎలా బలోపేతం చేయాలి అనే అంశాలపై చర్చ జరగాల్సిన వేదికలో తమ్మినేని సీతారాంను లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసమని చిరంజీవి నాగ్ ప్రశ్నించారు గొర్లె కిరణ్‌కుమార్ చింతాడ రవికుమార్ సేవలను ప్రశంసిస్తూ మాట్లాడటం తమకు అభ్యంతరం కాదని, అయితే తమ్మినేని సీతారాం, ప్రస్తుత ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ మధ్య కుటుంబ సంబంధాలను ప్రస్తావించి వారిద్దరూ ఒకటేననే విధంగా మాట్లాడటం సరికాదన్నారు. రక్తసంబంధం వేరు రాజకీయ సంబంధం వేరు.. కుటుంబ బంధుత్వం వేరు.. రాజకీయ ప్రయాణం వేరు అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని స్పష్టం చేశారు.కేవలం బంధుత్వం ఉందనే కారణంతో తమ్మినేని సీతారాం, కూన రవికుమార్ మధ్య రాజకీయ అనుబంధం ఉందని, వ్యక్తిగత రాజకీయ అవగాహన ఉందని ఆరోపించడం వాస్తవాలను వక్రీకరించడమేనన్నారు.

తమ్మినేని సీతారాంకు కూన రవికుమార్‌తో రాజకీయంగా ఎటువంటి అనుబంధం లేదని ఆయన స్పష్టం చేశారు.చింతాడ రవికుమార్‌పై వరుసగా పోలీసు కేసులు నమోదవుతున్న అంశాన్ని కూడా సమావేశంలో ప్రస్తావించి, ప్రభుత్వం మీద పోరాటం చేస్తున్నందుకే కేసులు వస్తున్నాయని చెప్పడం ఒకవైపు, తమ్మినేని సీతారాంపై ఎలాంటి కేసులు పెట్టడం లేదని పోల్చడం వెనుక ఉద్దేశం ఏమిటని చిరంజీవి నాగ్ ప్రశ్నించారు. ఒక నాయకుడిపై కేసులు ఉండటం, మరో నాయకుడిపై కేసులు లేకపోవడాన్ని కుటుంబ సంబంధాలకు లేదా రాజకీయ అనుబంధాలకు ముడిపెట్టడం సరైన రాజకీయ సంస్కృతి కాదన్నారు.అయితే ఈ వ్యాఖ్యల కంటే తనకు మరింత బాధ కలిగించింది వేదికపై ఉన్న ముఖ్య నాయకుల వైఖరేనని చిరంజీవి నాగ్ అన్నారు. తమ్మినేని సీతారాంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న వ్యక్తులను నియంత్రించాల్సిన బాధ్యత పార్టీ తరఫున వేదికపై ఉన్న నాయకులకు ఉందని, కానీ వారెవరూ ఖండించకుండా చిరునవ్వులు చిందించడం ఏమిటని ప్రశ్నించారు. సీనియర్ నాయకుడిపై అవాకులు చవాకులు మాట్లాడుతుంటే మౌనంగా ఉండటం వారి స్థాయికి తగదన్నారు. పార్టీ శ్రేణులకు ఐక్యత, క్రమశిక్షణపై హితబోధ చేయాల్సిన సమావేశం వ్యక్తిగత విమర్శలకు వేదికగా మారడం వైసీపీకి మంచిది కాదన్నారు. తమ్మినేని సీతారాంకు 45 ఏళ్లకు పైగా సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉందని, రాష్ట్ర మంత్రిగా, సభాపతిగా పనిచేసిన సీనియర్ నాయకుడని చిరంజీవి నాగ్ గుర్తుచేశారు. ఎన్టీఆర్‌తో రాజకీయ ప్రయాణం చేసిన సమయంలోనూ, అనంతరం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని వైసీపీలోనూ పార్టీ కట్టుబాట్లకు లోబడి, పార్టీ నిర్ణయాలను గౌరవిస్తూ పనిచేశారని తెలిపారు. 2019 ఎన్నికల్లో జిల్లాలో వైసీపీ విజయానికి తన తండ్రి కూడా కీలకంగా పనిచేశారని పేర్కొన్నారు జిల్లాలో ప్రస్తుత వైసీపీ పరిస్థితిపై పార్టీ అగ్ర నాయకత్వం స్వతంత్ర సంస్థతో సర్వే నిర్వహించాలని చిరంజీవి నాగ్ కోరారు.ధర్మాన కృష్ణదాస్ ఆధ్వర్యంలో పార్టీ పరిస్థితి ఎలా ఉందో వాస్తవంగా తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ధర్మాన సోదరులు అనుసరిస్తున్న స్వపక్షంలో విపక్ష పాత్ర వల్ల పార్టీకి నష్టం జరుగుతోందని,ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి వస్తుందని అన్నారు స్వతంత్ర సంస్థ ద్వారా సర్వే నిర్వహిస్తే జిల్లాలో పార్టీ వాస్తవ పరిస్థితి, ధర్మాన కృష్ణ దాస్ నాయకత్వంపై కార్యకర్తలకు ఉన్న అభిప్రాయం, ప్రజాభిప్రాయం స్పష్టమవుతుందని తెలిపారు రక్త సంబంధీకులుగా ఉండి రాజకీయంగా ప్రత్యర్థులుగా కొనసాగుతున్న కుటుంబాలు జిల్లాలోనే కాక రాష్ట్రవ్యాప్తంగా ఉన్నాయని చిరంజీవి నాగ్ అన్నారు అందువల్ల కుటుంబ బంధుత్వాలను రాజకీయ సంబంధాలతో ముడిపెట్టడం సరికాదన్నారు ధర్మాన సోదరుల మేనల్లుడు ప్రస్తుతం తెలుగుదేశం పార్టీలో ఉండగా,వారు వైసీపీలో ఉన్నమాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. వారికి, తమ మేనల్లుడుకు ఉండే రాజకీయ మ్యూచ్ ఫిక్సింగ్ కూడా తేటతెల్లశీ చేయాలని చిరంజీవి నాగ్ కోరారు జిల్లాలో సామాజిక వర్గాల నేపథ్యంలో పార్టీలకు అతీతంగా కొనసాగుతున్న రాజకీయ సమీకరణాలు ప్రజలకు తెలుసని, కింజరాపు--ధర్మాన కుటుంబాల మధ్య రాజకీయ దోబూచులాటలు, పరస్పర రాజకీయ ప్రయోజనాలపై జరుగుతున్న చర్చలు కూడా ప్రజలకు తెలియనివి కావన్నారు.గతంలో ఎచ్చెర్ల నియోజకవర్గంలో ధర్మాన ప్రసాదరావు జోక్యంపై గొర్లె కిరణ్‌కుమార్ స్వయంగా ఆవేదన వ్యక్తం చేసిన విషయాన్ని చిరంజీవి నాగ్ గుర్తుచేశారు. ఆ సమయంలో తన తండ్రి తమ్మినేని సీతారాం జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ఉండగా, ఈ అంశాన్ని పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి,ఎచ్చెర్లలో రాజకీయ జోక్యాన్ని నియంత్రించగలిగిన విషయాన్ని ప్రస్తావించారు. అలాంటి గతాన్ని మరిచి ఇప్పుడు తన తండ్రిపై విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.చింతాడ రవికుమార్‌ను ఆముదాలవలస నియోజకవర్గ సమన్వయకర్తగా పార్టీ అధిష్ఠానం నియమించినప్పుడు తాము స్వాగతించామని చిరంజీవి నాగ్ తెలిపారు. గత పదేళ్లకు పైగా నియోజకవర్గంలో పార్టీ నిర్ణయాన్ని గౌరవిస్తూ కేడర్, ముఖ్య నాయకులు పనిచేశారని, ఎప్పుడూ పార్టీ అధినేత నిర్ణయానికి వ్యతిరేకంగా వెళ్లలేదన్నారు శ్రీకాకుళం పార్లమెంటరీ పరిధిలో పార్టీ కార్యక్రమాల్లో తన తండ్రి చురుకుగా పాల్గొంటున్నారని, ఆయనకు చిల్లర రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహకంగా నిర్వహించిన సమావేశంలో కార్యకర్తలకు ఎన్నికల వ్యూహం, పార్టీ బలోపేతం, గ్రామస్థాయి కేడర్‌ను సమాయత్తం చేసే అంశాలపై దిశానిర్దేశం చేయాల్సింది పోయి, ఒక సీనియర్ నాయకుడిని రాజకీయంగా దూషించడానికే సమావేశం పరిమితం కావడం బాధాకరమని చిరంజీవి నాగ్ అన్నారు. సిద్ధాంతాలు పరంగా కాకుండా, వ్యక్తిగతంగా వస్తే, 'ఢీ' కొట్టే సత్తా తన తండ్రికి ఉందన్నారు. నాలుగున్నర దశాబ్దాల రాజకీయ జీవితంలో..జిల్లాలో పాటు రాష్ట్రస్థాయిలోనే పలువురు ఉద్దండులను ఢీకొట్టిన చరిత్ర తన తండ్రికి ఉందన్నారు. ఇదే విషయాన్ని, తన తండ్రి పై విమర్శలు చేస్తున్నవారు గుర్తుంచుకోవాలన్నారు.పార్టీ వేదికపై తమ్మినేని సీతారాంపై తప్పుగా మాట్లాడిన వారిని ముఖ్య నాయకులు నియంత్రించి ఉంటే ఈ వివాదం వచ్చేది కాదన్నారు. వ్యక్తిగత విమర్శలకు కాకుండా పార్టీ ఐక్యతకు, భవిష్యత్ ఎన్నికల్లో వైసీపీ విజయానికి నాయకులు ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన కోరారు.

టీపీసీసీ రాష్ట్ర సోషల్ మీడియా సెక్రటరీగా ఎస్. దయాకర్ రెడ్డి

రంగారెడ్డి సోషల్ మీడియా అధ్యక్షుడి నుంచి రాష్ట్ర స్థాయి బాధ్యతలు.. పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తా
నమ్మకానికి నిదర్శనంగా రాష్ట్ర బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు -- ఎస్. దయాకర్ రెడ్డి

షాద్‌నగర్ ప్రతినిధి, సెప్టెంబర్ 15 (తెలుగు జ్యోతి న్యూస్):

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) రాష్ట్ర సోషల్ మీడియా సెక్రటరీగా షాద్‌నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలానికి చెందిన ఎస్. దయాకర్ రెడ్డి నియమితులయ్యారు. టీపీసీసీ సోషల్ మీడియా చైర్మన్ నవీన్ పెట్టం ఆధ్వర్యంలో ఆయనకు ఈ రాష్ట్ర స్థాయి బాధ్యతలు అప్పగించారు.కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సంవత్సరాలుగా అంకితభావంతో పనిచేస్తూ, రంగారెడ్డి జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడిగా పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంలో దయాకర్ రెడ్డి కీలకంగా వ్యవహరించారు. ఆయన సేవలను గుర్తించిన పార్టీ అధిష్ఠానం తాజాగా టీపీసీసీ రాష్ట్ర సోషల్ మీడియా సెక్రటరీగా నియమించింది. ఈ సందర్భంగా ఎస్. దయాకర్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర స్థాయి బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, చల్లా వంశీచందర్ రెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో పాటు పార్టీ నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఇది పదవి కాదు.. నాపై పార్టీ నాయకత్వం ఉంచిన నమ్మకానికి ప్రతీక. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లి, పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తాను. నాయకులు, కార్యకర్తల సమన్వయంతో సోషల్ మీడియా వేదికగా పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్తాను" అని దయాకర్ రెడ్డి తెలిపారు.

తెలంగాణ రక్షణ సేన కేంద్ర పార్టీ కార్యాలయంలో అధినేత్రి కవితమ్మను కలిసిన ఎం శ్రీనివాస్ రెడ్డి.

తెలుగు జ్యోతి దినపత్రిక సెప్టెంబర్ 15
సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.

టి ఆర్ ఎస్ పార్టీ అధినేత్రి కవితమ్మను హైదరాబాద్‌శ్రీ లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో, ఎం శ్రీనివాస్ రెడ్డి ఈరోజు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. తనను తెలంగాణ రక్షణ సేన మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ గా నియమించిన సందర్భంగా మర్యాదపూర్వకంగా తెలంగాణ రక్షణ సేన చీఫ్ కవితను కలిసి పూల గుచ్చం అందించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎం శ్రీనివాస్ రెడ్డి తో పాటు, జహీరాబాద్ పార్లమెంట్ టిఆర్ఎస్ రక్షణ సేన ఇంచార్జ్ వేణుమాధవ్, మరియు సంగారెడ్డి నియోజకవర్గం టిఆర్ఎస్ రక్షణ సేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాపురం యూత్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు

తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం:

ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కృష్ణాపురం సోమవారం నాడు వినాయక చవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.కృష్ణాపురం యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహానికి భక్తులు పెద్ద సంఖ్యలో గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణనాథుడు ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కృష్ణాపురం యువత వారు ఆక ఆకాశీక్షించారు

సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు.

తెలుగు జ్యోతి దినపత్రిక సెప్టెంబర్ 14 సంగారెడ్డి జిల్లా స్టాఫ్ రిపోర్టర్.

సంగారెడ్డి జిల్లా , సంగారెడ్డి టౌన్ న్యూస్, సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్. క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విగ్నేశ్వరుని విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ

సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులు సంగారెడ్డి ప్రజల పైన ఆశీస్సులు, ఆశీర్వాదం ప్రతి ఒక్కరి కుటుంబం పై ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. ప్రతి ఇంట్లో ఆనందం, విజయాలు, కుటుంబంలో ఆరోగ్యం, సుఖ సంతోషాలు వెల్లి విజయాలని ఆకాంక్షిస్తున్నాను అన్నారు. ఈ వినాయక చవితి భక్తిశ్రద్ధలతో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ జరుపుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో చింత సాయినాథ్ రాష్ట్ర యువ నాయకులు, డాక్టర్ శ్రీహరి జిల్లా నాయకులు, కొండల్ రెడ్డి మాజీ జడ్పిటిసి సభ్యులు, ఏం విట్టల్ కొండాపూర్ మండల పార్టీ అధ్యక్షులు, పి గోవర్ధన్ రెడ్డి మాజీ సర్పంచ్, శ్రావణ్ రెడ్డి, బి ఆర్ ఎస్ యువత పట్టణ అధ్యక్షులు, జీ వి శ్రీనివాస్ పట్టణ నాయకులు, రాహుల్ అఖిల్, సంగారెడ్డి పట్టణ నాయకులు తదితరులు పూజలో పాల్గొన్నారు.

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

మళ్లీ పాత పీఏసీఎస్ పాలకవర్గానికే పట్టం

జీవో నంబర్ 432ను రద్దు చేసిన తెలంగాణ హైకోర్టు

హైకోర్టు తీర్పుపై మేకగూడ పీఏసీఎస్ చైర్మన్ మంజుల రెడ్డి హర్షం

నందిగామ, సెప్టెంబర్ 15 (తెలుగు జ్యోతి న్యూస్):

మేకగూడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) పాలకవర్గంపై తెలంగాణ హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసినట్లు పీఏసీఎస్ చైర్మన్ మంజుల రెడ్డి తెలిపారు. పీఏసీఎస్ వ్యవస్థకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 432ను హైకోర్టు రద్దు చేసిందని, ప్రభుత్వం కొత్తగా ఉత్తర్వులు జారీ చేసే వరకు పాత పాలకవర్గాన్ని కొనసాగించాలని ఆదేశించినట్లు వెల్లడించారు. మేకగూడ పీఏసీఎస్ పాలకవర్గాన్ని మార్చి కొత్త కమిటీని ఏర్పాటు చేయడంపై మంజుల రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు రిట్ పిటిషన్ నంబర్ 27257/2026 దాఖలు చేశారు. పిటిషన్‌పై మంజుల రెడ్డి తరఫు న్యాయవాది, ప్రభుత్వం తరఫు న్యాయవాదుల వాదనలు విన్న అనంతరం హైకోర్టు జీవో నంబర్ 432పై కీలక నిర్ణయం తీసుకున్నట్లు ఆమె తెలిపారు. తన హయాంలో పీఏసీఎస్‌కు సంబంధించిన అధికారిక భవనం, గోదాం నిర్మాణ పనులు చేపట్టినా అవి ప్రారంభానికి నోచుకోకముందే పాలకవర్గాన్ని మార్చారని మంజుల రెడ్డి పేర్కొన్నారు. అనంతరం కొత్త కమిటీ ఏర్పాటు చేయడంతో ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ న్యాయస్థానాన్ని ఆశ్రయించినట్లు తెలిపారు. హైకోర్టు ఉత్తర్వులు న్యాయం గెలిచిన విజయంగా భావిస్తున్నామని మంజుల రెడ్డి, పాత పాలకవర్గం సభ్యులు పేర్కొన్నారు. ఈ తీర్పు రైతుల విజయమని, పీఏసీఎస్ వ్యవస్థలో రైతుల ఓటు హక్కుకు ప్రాధాన్యం ఉండాలని అన్నారు.పీఏసీఎస్, ప్రాథమిక వ్యవసాయ రుణ సంఘాల పాలకవర్గాలు రైతుల ఓట్ల ద్వారా ఎన్నికయ్యే వ్యవస్థ అని మంజుల రెడ్డి తెలిపారు. నామినేషన్ ద్వారా రాజకీయ నాయకులు, కార్యకర్తలకు పదవులు కట్టబెట్టడం సరైన విధానం కాదని

అన్నారు. ప్రభుత్వం తన వైఖరిని మార్చుకుని ఎన్నికల ద్వారా పాలకవర్గాలను ఏర్పాటు చేయాలని, రైతుల ఓటు హక్కును గౌరవించాలని ఆమె కోరారు.

పోలీస్ స్టేషన్‌లోనే దాడికి యత్నమా..?

ప్రజాస్వామ్యానికి ఇది ప్రమాదకరం! బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి: మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

వికారాబాద్ జిల్లా బ్యూరో వి వెంకటేష్ చారి

తెలుగు జ్యోతి న్యూస్...

హైదరాబాద్: సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేటీఆర్ పీఏ, పీఆర్వోపై దాడికి ప్రయత్నం జరిగిన ఘటనపై వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ తీవ్రంగా స్పందించారు.ప్రజాస్వామ్యంలో రాజకీయ భిన్నాభిప్రాయాలు సహజమేనని, అయితే వాటిని వ్యక్తిగత దాడులకు దారితీయడం ఏమాత్రం సమర్థనీయం కాదని ఆయన అన్నారు. చట్టాన్ని కాపాడాల్సిన పోలీస్ స్టేషన్‌లోనే దాడికి యత్నం జరగడం ఆందోళనకరమైన విషయమని పేర్కొన్నారు.ఘటనపై పోలీసులు సమగ్రంగా విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని, దాడికి ప్రయత్నించిన వారిని గుర్తించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డాక్టర్ మెతుకు ఆనంద్ డిమాండ్ చేశారు.రాజకీయ విభేదాలను దాడులు, బెదిరింపుల స్థాయికి తీసుకెళ్లడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవిస్తూ శాంతియుత వాతావరణాన్ని కాపాడాలని సూచించారు.

మద్ది శ్రీనివాస్ రెడ్డికి మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్‌గా బాధ్యతలు

సదాశివపేట: తెలంగాణ రక్షణ సేన (TRS) మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్‌గా సంగారెడ్డి మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ మద్ది శ్రీనివాస్ రెడ్డి నియామకమైన సందర్భంగా మంగళవారం సదాశివపేట మండలం వెంకటాపురంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారికి అర్చన నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సంక్షేమంగా ఉండాలని ప్రార్థించారు.అనంతరం మద్ది శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో bఆ పార్టీని గ్రామ గ్రామాన విస్తరిస్తామని తెలిపారు. ప్రతి గ్రామంలో పాంచజన్య సభలు నిర్వహించి పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్తామని

అన్నారు. తనకు మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్‌గా అవకాశం కల్పించిన పార్టీ అధ్యక్షురాలు కవితమ్మకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

వేణుమాధవ్ ఆధ్వర్యంలో సన్మానం

మద్ది శ్రీనివాస్ రెడ్డిని మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్‌గా నియమించిన సందర్భంగా bఆ జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ వేణుమాధవ్, రాష్ట్ర నాయకులు శంకర్ నాయక్ కలిసి శ్రీనివాస్ రెడ్డిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్దనూరు ఉపసర్పంచ్ పరమేశ్వర్, బస్వరాజు, నర్సిములు, బెస్త రాము, శ్రీనివాస్, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరు మున్సిపాలిటీలో శ్రీరామ్ నగర్‌లో ఘనంగా వినాయక చవితి పూజలు

యువత సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన

బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్

కొత్తూరు ప్రతినిధి, సెప్టెంబర్ 15 (తెలుగు జ్యోతి న్యూస్):

కొత్తూరు మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీరామ్ నగర్ కాలనీలో వినాయక చవితి సందర్భంగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలనీ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక పూజలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా కాలనీ ప్రజలకు వినాయక చవితి శు భాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వినాయకుడిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్, తాజా మాజీ కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ గౌడ్, తాజా మాజీ కౌన్సిలర్ సోమ్లా నాయక్, కొత్తూరు మాజీ ఎంపీటీసీ మాదారం అనురాధ కృష్ణ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ నాయకుడు మొర జనార్దన్ రెడ్డి, పేపర్ యాదయ్య గౌడ్, మాదారం పరంధాములు గౌడ్, కొండ రెడ్డి విష్ణుమూర్తి, శ్రీరామ్ నగర్ కాలనీ యూత్ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవకు గౌరవ డాక్టరేట్!

డాక్టర్ నరేందర్ గౌడ్‌కు మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సత్కా

కోవిడ్ సమయంలో సుమారు 500 మందికి అండగా నిలిచిన సేవ

- ఉచిత వైద్య శిబిరాలు, ఆరోగ్య సేవలకు గుర్తింపు

తెలుగు జ్యోతి న్యూస్ కుత్బుల్లాపూర్: సెప్టెంబర్ 15

ప్రజాసేవను జీవిత ధ్యేయంగా ఎంచుకుని, ప్రజారోగ్య రంగంలో నిరంతరం సేవలందిస్తున్న డాక్టర్ మండాది నరేందర్ గౌడ్‌కు ప్రతిష్ఠాత్మక గౌరవం లభించింది. సామాజిక సేవ, ఆరోగ్య సేవలు, ఉచిత వైద్య శిబిరాల ద్వారా అందించిన సేవలను గుర్తించిన మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ ఆయనను ఎంపిక చేసి హానరరీ డాక్టరేట్ అవార్డు--2026తో సత్కరించింది. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం జూపెడ గ్రామానికి చెందిన మండాది మల్లయ్య, పద్మ దంపతుల చిన్న కుమారుడు నరేందర్ గౌడ్. చిన్ననాటి నుంచే ప్రజలకు సేవ చేయాలనే ఆసక్తితో ముందుకు సాగిన ఆయనకు మేనమామ బొల్లికొండ వెంకటనారాయణ ప్రోత్సాహం అందించారు. మధిరలో బొల్లగాని వీరభద్రం దంపతుల సహకారంతో విద్యాభ్యాసాన్ని కొనసాగించారు. అనంతరం శీలం వెంకటరెడ్డికి శిష్యుడిగా ఉంటూ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయుర్వేద రంగంలో గవర్నమెంట్ రీజినల్ డైరెక్టర్ డాక్టర్ రామాచార్యుల వద్ద శిష్యుడిగా చేరి పలు ఆరోగ్య శిబిరాల్లో పాల్గొన్నారు. ఈ అనుభవంతో ప్రజారోగ్యంపై మరింత ఆసక్తి పెంచుకున్నారు. వైద్య రంగంలో సేవ చేయాలనే లక్ష్యంతో హెల్త్ సైన్స్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి కొంతకాలం ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రిలో పనిచేశారు. ఉచిత వైద్య సేవలకు శ్రీకారం: ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో 2016లో సొంతంగా మెడికల్ షాప్‌తో పాటు ప్రాథమిక చికిత్సా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ప్రజలకు వైద్య సేవలు, ఆరోగ్య సలహాలు అందిస్తున్నారు.కోవిడ్‌లో సేవా స్ఫూర్తి: కోవిడ్ మహమ్మారి సమయంలో నరేందర్ గౌడ్ తన సేవలను మరింత విస్తరించారు. బాధితులకు స్వచ్ఛందంగా ఉచిత మందులు, ఆక్సిజన్, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. సుమారు 500 మంది కోవిడ్ బాధితులకు అవసరమైన సహాయం అందించినట్లు తెలిపారు.గతంలోనూ అవార్డులు: ఆయన సేవలను గుర్తించిన పలు సంస్థలు గతంలోనూ సత్కరించాయి. 2020లో 'సేవారత్న', 2021లో 'వైద్యరత్న' అవార్డులను రవీంద్రభారతిలో అందుకు న్నారు. తాజాగా ఢిల్లీ సెక్టార్--20లోని ది కస్టల్ ఆర్ట్ థియేటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో హానరరీ డాక్టరేట్ అవార్డు--2026ను నరేందర్ గౌడ్‌కు ప్రదానం చేశారు. పీహెచ్‌హెచ్‌డీఎంబీఆర్ చైర్మన్ డాక్టర్ సీపీ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలు రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. సుప్రీంకోర్టు అడ్వకేట్ డాక్టర్ గీతాంజలి శర్మ తదితరుల చేతుల మీదుగా ఈ

గౌరవాన్ని అందుకున్నారు. ప్రజారోగ్యం, సామాజిక సేవ, ఉచిత వైద్య శిబిరాల ద్వారా అందిస్తున్న సేవలకు ఈ గౌరవం దక్కడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. ప్రజాసేవను మరింత విస్తృతంగా కొనసాగించేందుకు ఈ పురస్కారం తనకు ప్రేరణగా నిలుస్తుందని డాక్టర్ నరేందర్ గౌడ్ పేర్కొన్నారు.

అంతరిక్షంలో అమెరికా ఆయుధాలు..

తీవ్రంగా స్పందించిన చైనా

అంతరిక్షంలో అమెరికా ఆయుధాలను మోహరించడాన్ని చైనా తీవ్రంగా ఖండించింది. అంతరిక్షంలో సైనిక కార్యకలాపాలను, ఆయుధ సమీకరణను తక్షణమే నిలిపివేయాలని వాషింగ్టన్‌ను డిమాండ్ చేసింది. ఈ మేరకు చైనా విదేశాంగ శాఖ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది. అంతరిక్షంలో తమ వద్ద "కక్ష్య నియంత్రణ ఆయుధాలు" ఉన్నాయని యూఎస్ ఎయిర్ ఫోర్స్ సెక్రటరీ ట్రాయ్ మీంక్ బహిరంగంగా అంగీకరించిన మరుసటి రోజే చైనా ఈ విధంగా స్పందించింది. తమ బలగాలపై జరిగే శత్రు దాడులను తిప్పికొట్టేందుకే ఈ ఆయుధాలను మోహరించినట్లు ఆయన వెల్లడించారు. అయితే, ఇవి ఎలాంటి ఆయుధాలు, వాటి సామర్థ్యాలేమిటనే వివరాలను మాత్రం ఆయన బహిర్గతం చేయలేదు. ఆ వివరాలు వెల్లడిస్తే వాటి వ్యూహాత్మక ప్రాధాన్యత దెబ్బతింటుందని ఆయన పేర్కొన్నారు. "అంతరిక్షాన్ని కేవలం శాంతియుత ప్రయోజనాలకే వినియోగించాలి. దానిని యుద్ధ క్షేత్రంగా మార్చే ఏ ప్రయత్నాన్నైనా చైనా వ్యతిరేకిస్తుంది. స్పేస్‌లో ఆయుధ పోటీని మేం నిరోధిస్తాం. అమెరికా తన సైనిక కార్యకలాపాలను నిలిపివేసి, ప్రపంచ వ్యూహాత్మక స్థిరత్వాన్ని కాపాడాలి" అని చైనా తన ప్రకటనలో స్పష్టం చేసింది. 1967 నాటి అంతరిక్ష ఒప్పందం ప్రకారం రోదసిలో అణుబాంబులు వంటి సామూహిక విధ్వంసక ఆయుధాల వినియోగాన్ని నిషేధించారు. అయితే, ఉపగ్రహాలను అడ్డుకునే సంప్రదాయ ఆయుధాలపై ఎటువంటి నిషేధం లేదు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రతిపాదించిన 'గోల్డెన్ డోమ్' మిస్సైల్ డిఫెన్స్ సిస్టమ్‌లో భాగంగానే ఈ సైనిక విస్తరణ జరుగుతున్నట్లు తెలుస్తోంది. మరోవైపు, చైనా, రష్యాలు కూడా ఇటువంటి కౌంటర్-స్పేస్ సామర్థ్యాలను అభివృద్ధి చేస్తుండటంతో, రోదసిలో కొత్త ఆయుధ పోటీ ప్రారంభమైందన్న

నెంబర్ ప్లేట్ లేని బైక్‌లపై నిఘా ఏదీ?

అమీన్‌పూర్ చందానగర్‌లో చోరీల కలకలం.. గ్యాస్ సిలిండర్లే టార్గెట్

టీములుగా తిరుగుతున్నారన్న అనుమానాలు.. కాలనీల్లో రెక్కీ చేస్తున్నారా

అమీన్‌పూర్, సెప్టెంబర్ 15

(తెలుగు జ్యోతి రిపోర్టర్ మన్నే ప్రసాద్):

అమీన్‌పూర్--చందానగర్ పరిసర ప్రాంతాల్లో నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాల సంచారం స్థానికుల్లో అనుమానాలు రేకెత్తిస్తోంది. ఇటీవల గ్యాస్ సిలిండర్ల చోరీలకు పాల్పడుతున్న వ్యక్తులు ఇలాంటి వాహనాలపై సంచరిస్తున్నారన్న సమాచారంతో కాలనీవాసుల్లో ఆందోళన పెరుగుతోంది. ఒకవైపు చోరీలు.. మరోవైపు నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న బైక్‌లు.. దీంతో వీటి మధ్య ఏమైనా సంబంధం ఉందా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

గ్యాస్ డెలివరీ ఆటోలే టార్గెట్?

వినియోగదారులకు సిలిండర్ అందించేందుకు డెలివరీ సిబ్బంది ఇంట్లోకి వెళ్లిన సమయంలో ఆటో వద్ద ఎవరూ లేకపోవడాన్ని గమనించి, కొందరు గుర్తుతెలియని వ్యక్తులు సిలిండర్లను అపహరిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. నెంబర్ ప్లేట్ లేని బైక్‌లపై వచ్చి.. అదును చూసి చోరీ చేసి.. క్షణాల్లో అక్కడి నుంచి వెళ్లిపోతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. డెలివరీ సిబ్బంది అప్రమత్తంగా లేకపోతే సిలిండర్లను సులభంగా ఎత్తుకెళ్లే అవకాశం ఉండటంతో గ్యాస్ సరఫరా సిబ్బంది కూడా జాగ్రత్తలు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

చోరీలతో ఆగుతారా?

సిలిండర్ల చోరీల కోసం కాలనీల్లో అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులు ముందుగా పరిసరాలను గమనిస్తూ రెక్కీ నిర్వహిస్తున్నారా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం గ్యాస్ సిలిండర్లు లక్ష్యంగా ఉన్నా.. ఇదే తరహా వ్యక్తులు ఇళ్ల చుట్టూ తిరుగుతుంటే భవిష్యత్‌లో ఇళ్ల చోరీలు, మహిళల మెడలో గొలుసులు లాక్కెళ్లే ఘటనలకు దారితీసే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.పగలు, రాత్రి తేడా లేకుండా కాలనీల్లో సంచరిస్తున్న అనుమానాస్పద వ్యక్తులు, నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై పోలీసులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

నిఘా.. తనిఖీలు పెంచాలి

అమీన్‌పూర్, చందానగర్ పరిధిలో నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ముఖ్యంగా ప్రధాన రహదారులతో పాటు కాలనీల్లోని ప్రవేశ, నిష్క్రమణ మార్గాలపై సీసీ కెమెరాల ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించి అనుమానాస్పద వాహనాల కదలికలను గుర్తించాలని కోరుతున్నారు.రాత్రి వేళల్లో పోలీసుల గస్తీ పెంచడంతో పాటు, అనుమానాస్పదంగా సంచరించే వ్యక్తులను విచారిస్తే చోరీలకు అడ్డుకట్ట వేయవచ్చని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

గ్యాస్ సిలిండర్ల చోరీతో మొదలైన కలకలం.. రేపటి రోజుల్లో మరింత పెద్ద నేరాలకు దారితీయకుండా పోలీసులు ఇప్పుడే అప్రమత్తం కావాలన్న డిమాండ్ వినిపిస్తోంది.



Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

రోడ్డుపై సంతకు చెక్... వ్యాపారానికి కొత్త చోటు!

అమీన్‌పూర్, సెప్టెంబర్ 15 తెలుగు జ్యోతి రిపోర్టర్ మన్నె ప్రసాద్

ట్రాఫిక్‌కు ఊరట.. చిరు వ్యాపారులకు భరోసా సాయిరామ్ ఎన్‌క్లేవ్ ఫేస్-2 వద్ద ప్రభుత్వ స్థల పరిశీలన అమీన్‌పూర్‌లో వారపు సంతతో ఒకవైపు ట్రాఫిక్ తంటాలు.. మరోవైపు చిరు వ్యాపారుల బతుకు బండి! రోడ్డుపై దుకాణాలు ఏర్పాటు చేయొద్దంటూ అధికారులు హెచ్చరించడంతో ఉపాధి కోల్పోయే పరిస్థితిలో ఉన్న వ్యాపారులకు అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అండగా నిలిచారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా.. వ్యాపారులకు నష్టం లేకుండా సమస్యకు ప్రత్యామ్నాయ మార్గం చూపించారు.

అమీన్‌పూర్ గ్రామంలో గురువారం, ఆదివారం జరిగే వారపు సంత కారణంగా ప్రధాన రహదారిపై రాకపోకలకు అంతరాయం ఏర్పడుతున్న నేపథ్యంలో అధికారులు రోడ్లపై దుకాణాలు ఏర్పాటు చేయవద్దని హెచ్చరిస్తున్నారు. దీంతో దుకాణాలు ఎక్కడ ఏర్పాటు చేసుకోవాలో తెలియక వ్యాపారులు ఆందోళనకు గురయ్యారు. చివరకు తమ సమస్యను మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.

'ట్రాఫిక్ కూడా ముఖ్యం.. వ్యాపారి బతుకు కూడా ముఖ్యం'

వ్యాపారుల సమస్యను విన్న తుమ్మల పాండురంగారెడ్డి.. కేవలం అధికారులను తప్పుబట్టడంతో సమస్య పరిష్కారం కాదని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా వ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపించడమే సరైన పరిష్కారం అని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో అమీన్‌పూర్ నుంచి నవ్య

చౌరస్తా వైపు వెళ్లే మార్గంలో సాయిరామ్ ఎన్‌క్లేవ్ ఫేస్-2 ఎదురుగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. వారపు సంతకు అనువుగా ఉంటుందని భావించి ఆ స్థలాన్ని మార్కెట్ ఏర్పాటుకు వినియోగించేందుకు చర్యలు చేపట్టారు.స్థలాన్ని జేసీబీలతో చదును చేయించి వ్యాపారులు దుకాణాలు ఏర్పాటు చేసుకునేలా సౌకర్యాలు కల్పించడంతో పాటు, వినియోగదారులకు ఇబ్బంది లేకుండా విద్యుత్ దీపాల ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

రోడ్డుకు విముక్తి.. వ్యాపారానికి భరోసా

ప్రధాన రహదారిపై మార్కెట్ నిర్వహిస్తే వాహనదారులు, పాదచారులకు ఇబ్బందులు తప్పవని తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. అదే సమయంలో చిరు వ్యాపారుల ఉపాధిని దెబ్బతీయకుండా చూడాల్సిన బాధ్యత కూడా ఉందన్నారు.

"ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బంది ఉండకూడదు.. చిరు వ్యాపారి పొట్ట కొట్టకూడదు. రెండు సమస్యలకు ఒకేసారి పరిష్కారం చూపించాలి" అనే విధంగా ప్రత్యామ్నాయ స్థలాన్ని సిద్ధం చేయడం పట్ల వ్యాపారులు హర్షం వ్యక్తం చేశారు.

'మా పొట్ట నింపారు'.. వ్యాపారుల కృతజ్ఞతలు

మార్కెట్ వ్యాపారులు మాట్లాడుతూ.. గత రెండు, మూడు వారాలుగా రోడ్లపై దుకాణాలు ఏర్పాటు చేయవద్దంటూ అధికారులు హెచ్చరిస్తుండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని తెలిపారు. ఎక్కడ వ్యాపారం చేసుకోవాలో తెలియని సమయంలో తుమ్మల పాండురంగారెడ్డిని ఆశ్రయించామని, తమ సమస్యను విన్న వెంటనే స్పందించి ప్రత్యామ్నాయ స్థలాన్ని చూపించారని చెప్పారు.స్థలాన్ని చదును చేయించడంతో పాటు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం తమకు ఎంతో భరోసా కలిగించిందని, "మా వ్యాపారానికి చోటు చూపించి.. మా పొట్ట నింపారు" అంటూ మాజీ చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణ, ఉపేందర్ రెడ్డి, దశరథ్, స్థానిక నాయకులు, మార్కెట్ వ్యాపార సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కులమతాలకు అతీతంగా
ఘనంగా వినాయక చవితి వేడుకలు

ఎల్లమ్మబండలో ఘనంగా గణనాథుని ప్రత్యేక పూజలు

21 కిలోల లడ్డూ అందిస్తున్న ఖలీల్‌కు సన్మానం

కూకట్ పల్లి, సెప్టెంబర్ 15 (తెలుగు జ్యోతి) :

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ఎల్లమ్మబండలో భక్తిశ్రద్ధలతో గణనాథుని పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఎల్లమ్మబండ వినాయక భక్త బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హారతులు నిర్వహించి భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి అల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. మత సామరస్యానికి ప్రతీకగా ఖలీల్ సేవలు వినాయక చవితి సందర్భంగా ఎల్లమ్మబండ వినాయక భక్త బృందానికి ప్రతి సంవత్సరం 21 కిలోల భారీ లడ్డూను అందిస్తున్న ఎం.డి. ఖలీల్‌ను ఈ సందర్భంగా దొడ్ల వెంకటేష్ గౌడ్ శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. కులమతాలకు అతీతంగా వినాయక చవితి ఉత్సవాల్లో భాగస్వామ్యమవుతూ, ప్రతి సంవత్సరం గణనాథునికి లడ్డూ ప్రసాదాన్ని అందిస్తున్న ముస్లిం సోదరుడు ఖలీల్ సేవలను వెంకటేష్ గౌడ్ ప్రత్యేకంగా ప్రశంసించారు. పండుగలు మతాలకే పరిమితం కాకుండా ప్రజల మధ్య ప్రేమ, సోదరభావం, ఐక్యతను పెంపొందించే వేదికలుగా నిలవాలని ఆయన పేర్కొన్నారు. వినాయక చవితి వేడుకల్లో అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి పాల్గొనడం సమాజానికి మంచి సందేశాన్ని ఇస్తుందని, ఇటువంటి స్నేహపూర్వక వాతావరణం ఎల్లప్పుడూ కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శశిధర్ పట్వారీ, చిన్నోళ్ల శ్రీనివాస్, సంపత్, కటిక రవి, దుర్గేశ్, భవాని, శ్రీకాంత్, యాకయ్య, కృష్ణ, పృథ్వీ, రాము, రవీందర్, వెంకటకృష్ణ తదితరులు పాల్గొని వినాయకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. "వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరి జీవితాల్లో సుఖశాంతులు, ఐక్యత, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలి" అంటూ భక్తులు ఆకాంక్షించారు.

గణనాథుడి మండపాల్లో విద్యుత్ భద్రతకు పెద్దపీట!

అమీన్‌పూర్, సెప్టెంబర్ 15 తెలుగు జ్యోతి రిపోర్టర్ మన్నె ప్రసాద్

బీరంగూడలో వినాయక మండపాలను పరిశీలించిన విద్యుత్ శాఖ ఉన్నతాధికారులుమాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో ఘన సత్కారంవినాయక నవరాత్రి ఉత్సవాల వేళ భక్తుల భద్రతకు విద్యుత్ శాఖ ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోంది. ఇందులో భాగంగా సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలోని బీరంగూడ డివిజన్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు మంగళవారం సందర్శించి, విద్యుత్ భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.మేడ్చల్ జోన్ విద్యుత్ శాఖ ముఖ్య ఇంజినీర్ రమేష్, సంగారెడ్డి జిల్లా పర్యవేక్షక ఇంజినీర్ సుధీర్, పటాన్‌చెరు విభాగ ఇంజినీర్ భాస్కర్, సహాయ విభాగ ఇంజినీర్ సంజీవ్ తదితరులు బీరంగూడలోని పలు వినాయక మండపాలను సందర్శించారు. మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి గణనాథుని ఆశీస్సులు పొందారు.

నందారం మండపంలో ఘన సత్కారం

అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా గణనాథుని మండపాన్ని విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నందారం నరసింహ గౌడ్ అధికారులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. తీర్థప్రసాదాలు అందజేశారు.

విద్యుత్ భద్రతలో ఏమాత్రం నిర్లక్ష్యం వద్దు

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భక్తుల భద్రతే అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు. భారీ గణనాథుల మండపాల వద్ద విద్యుత్ అలంకరణలు, దీపాల ఏర్పాటులో నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

నాణ్యమైన విద్యుత్ తీగలను మాత్రమే వినియోగించాలని, బహిరంగంగా తీగలు ఉండకుండా తగిన రక్షణ కల్పించాలని తెలిపారు. వర్షం, తేమ కారణంగా విద్యుత్ ప్రమాదాలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వదులుగా ఉన్న విద్యుత్ అనుసంధానాలు, వేలాడే తీగలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ సరిచేయాలని చెప్పారు.

నిబంధనలకు అనుగుణంగా విద్యుత్ అనుసంధానం పొందడంతో పాటు విద్యుత్ సిబ్బంది సూచనలు తప్పనిసరిగా పాటించాలని నిర్వాహకులకు సూచించారు.

క్షేత్రస్థాయి పర్యటన అభినందనీయం

మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్

మాట్లాడుతూ.. విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్వయంగా మండపాల వద్దకు వచ్చి భద్రతా ఏర్పాట్లను పరిశీలించడం అభినందనీయమన్నారు. గణనాథుని మండపాన్ని చీఫ్ ఇంజినీర్ రమేష్, ఎస్ఈ సుధీర్, డీఈ భాస్కర్, ఏడీఈ సంజీవ్ సందర్శించడం సంతోషంగా ఉందన్నారు. ఉత్సవ కమిటీలు విద్యుత్ శాఖ సూచించిన భద్రతా ప్రమాణాలను పాటించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈ రామకృష్ణ, వార్డు ప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

రేపల్లెవాడ ప్రతిభామూర్తులకు ఘన సన్మానం...

తొలి ప్రయత్నంలోనే నీట్ సాధించిన గోమతికి,

జూనియర్ లెక్చరర్ వంశీకృష్ణకు సత్కారం...

చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలు సాధించాలి: ఎస్సై నరేష్...

చింతకాని సెప్టెంబర్ 15 తెలుగు జ్యోతి ప్రతినిధి;

కష్టపడి చదివితే గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆటంకాలు కావని, ఉన్నత లక్ష్య సాధనకు క్రమశిక్షణే ప్రధాన కారణమని ఎస్సై నరేష్ అన్నారు. మండల పరిధిలోని రేపల్లెవాడ గ్రామంలో విద్యారంగంలో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గ్రామస్థులు, యువత అత్యంత ఘనంగా సన్మానించారు.?గ్రామానికి చెందిన తోటకూరి సత్యం--అరుంధతి దంపతుల కుమార్తె తోటకూరి గోమతి తొలిప్రయత్నంలోనే నీట్ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రభుత్వ వైద్య కళాశాలలో ఉచితంగా ఎంబీబీఎస్ సీటు సాధించింది. రేపల్లెవాడ గ్రామం నుంచి ఎంబీబీఎస్ చదువుతున్న తొలి విద్యార్థిగా గోమతి సరికొత్త చరిత్ర సృష్టించి, గ్రామానికి ఎనలేని పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చింది. ఈ సందర్భంగా కొత్తపల్లి వెంకటేశ్వర్లు (శివ) ఆధ్వర్యంలో గ్రామంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ అభినందన కార్యక్రమంలో గోమతితో పాటు ఆమె తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు. అలాగే ఇటీవల కాలంలో ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి, ప్రస్తుతం మధిరలో జూనియర్ లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్న సామినేని వంశీకృష్ణను కూడా గ్రామ పెద్దల సమక్షంలో సన్మానించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్సై నరేష్ మాట్లాడుతూ.. గోమతి, వంశీకృష్ణ సాధించిన విజయాలు రేపల్లెవాడకే కాకుండా పరిసర ప్రాంతాల యువతకు, విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. నేటి యువత మద్యం, డ్రగ్స్ వంటి చెడు వ్యసనాలకు బానిస కాకుండా విద్య, ఉద్యోగ రంగాల్లో ఉన్నత ఆశయాలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు కొత్తపల్లి మల్లేశ్వరరావు, పోతగాని పుల్లారావు, పట్టికూటి వీరబాబు, తాళ్లూరి శివ, మోహనాచారి, సామినేని ఫణికృష్ణ, గ్రామ పెద్దలు అమరనేని గోపయ్య, తమ్మినేని బుచ్చయ్య, మడిపల్లి కిరణ్‌బాబు, కట్ట రాములు, తోటకూరి వెంకటేశ్వర్లు, ఏటుకూరి మోహన్‌రావు, వేషాల సూర్యనారాయణ, సామినేని శ్రీనివాస్, వేషాల వెంకటేశ్వర్లు, బండి శ్రీనివాస్, షేక్ పుల్లయ్య, పాతూరి శ్రీను, షేక్ ఏసోబు, సామినేని నాగేశ్వరరావు తదితరులతో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.

మూసాపేట్‌లో ఘనంగా
గణపతి నవరాత్రి ఉత్సవాలు

భారీ గణనాథుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్

కూకట్ పల్లి, సెప్టెంబర్ 15 (తెలుగు జ్యోతి) :

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మూసాపేట్‌లో గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రారంభమయ్యాయి. మూసాపేట్ నవయువక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ గణనాథుని విగ్రహం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, ప్రార్థనలు చేశారు. ఉత్సవాల ప్రారంభ సందర్భంగా మూసాపేట్ మాజీ సర్పంచ్, నవయువక యూత్ అసోసియేషన్ వ్యవస్థాపకులు తూము శ్రీనివాస్ రావు, మూసాపేట్ మాజీ కార్పొరేటర్, నవయువక యూత్ అసోసియేషన్ అధ్యక్షులు తూము శ్రావణ్ కుమార్ ముఖ్యంగా పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణపతి నవరాత్రి ఉత్సవాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా కొనసాగాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తూము శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ.. వినాయక చవితి భక్తి, ఐక్యత, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచే పర్వదినమని, ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో గణనాథుని పూజించి ఆశీస్సులు పొందాలని అన్నారు. నవరాత్రి ఉత్సవాలను ప్రజలందరి సహకారంతో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఆయన కోరారు. నవయువక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ గణనాథుని విగ్రహం స్థానికులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. పరిసర ప్రాంతాల ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తూము వేణు, తూము వెంకటేష్, తూము నర్సింగ్, తూము శ్రీనివాస్, వినయ్, శ్యామ్, బాబు రావు, వేణు, వాసు, రాము, శ్రీధర్, వెంకటేష్, శ్రీనివాస్, సోముల సుందర్, మనోజ్, గణేష్, రాహుల్, సచిన్, రాము, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

మాత్కేపల్లిలో నిధుల దుర్వినియోగం

గ్రామాభివృద్ధి పక్కదారి.. కాంట్రాక్టర్లు, అధికారుల సొంత పనులకు పంచాయతీ సిబ్బంది!...
ప్రభుత్వ నిధులు, సిబ్బంది కొందరి స్వార్థానికే పరిమితమవుతున్నాయని గ్రామస్థుల తీవ్ర ఆగ్రహం...
ఉపాధి హామీ ఫీల్డ్ ఆఫీసర్, కాంట్రాక్టర్లపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్...

చింతకాని సెప్టెంబర్ 15 తెలుగు జ్యోతి ప్రతినిధి;

గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులు, కేటాయించిన సిబ్బంది కొందరి వ్యక్తిగత ప్రయోజనాలకే పరిమితమవుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మాత్కేపల్లి గ్రామంలో ఇటీవల చేపట్టిన సిసి రోడ్ల నిర్మాణం, వాటి నిర్వహణలో జరుగుతున్న అక్రమాలు స్థానికంగా తీవ్ర కలకలం రేపుతున్నాయి.

ప్రజాధనం దుర్వినియోగం

అధికారుల నిర్లక్ష్యం...

గ్రామంలో కాంట్రాక్టర్లు వేసిన సిసి రోడ్లకు నీళ్లు పట్టడం, మట్టి కట్టలు వేయడం వంటి పనులను కాంట్రాక్టర్ తన స్వసొంత ఖర్చులతో చేసుకోవాల్సి ఉండగా, పంచాయతీ వర్కర్ల చేత ఆ పనులు చేయిస్తున్నారు.నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ సొమ్ముతో జీతాలు పొందుతున్న పంచాయతీ సిబ్బందిని కాంట్రాక్టర్ తన వ్యక్తిగత పనులకు ఉపయోగిస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంపై గ్రామస్థులు మండిపడుతున్నారు.మరోవైపు, గ్రామంలో ఉపాధి హామీ పనులను పర్యవేక్షించాల్సిన ఫీల్డ్ ఆఫీసర్ కూడా నిబంధనలను తలకిందులు చేస్తున్నారు. పంచాయతీ వర్కర్లను గ్రామాభివృద్ధి పనులకు ఉపయోగించకుండా, తన సొంత ఇంటి పనుల కోసం వాడుకుంటున్నారని స్థానికులు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు.

కఠిన చర్యలకు గ్రామస్థుల డిమాండ్...

ప్రభుత్వ లక్ష్యానికి గండి కొడుతూ, పంచాయతీ సిబ్బంది సేవలను తమ స్వార్థానికి వాడుకుంటున్న అధికారులపై, కాంట్రాక్టర్లపై తక్షణమే ఉన్నతాధికారులు విచారణ జరిపాలని మాత్కేపల్లి గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోకపోతే ఆందోళన బాట పడతామని హెచ్చరిస్తున్నారు.

రామకృష్ణ వీధిలో ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు

భక్తిశ్రద్ధలతో పూజలు.. పెద్ద సంఖ్యలో పాల్గొన్న కాలనీవాసులు

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 15 (తెలుగు జ్యోతి) :

వివేకానంద నగర్ డివిజన్‌లోని రామకృష్ణ వీధిలో గణపతి వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రారంభమయ్యాయి. రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్, గణేష్ ఆర్మీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయకుని విగ్రహానికి వేదమంత్రోచ్చారణల మధ్య పూజలు, అభిషేకాలు నిర్వహించి భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి మహిళలు, చిన్నారులు, యువత, వృద్ధులు కలిపి సుమారు 500 మంది భక్తులు హాజరై గణనాథుడి ఆశీస్సులు పొందారు. దీంతో రామకృష్ణ వీధి భక్తుల సందడితో పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి మాట్లాడుతూ, కాలనీవాసుల సహకారంతో ప్రతి ఏడాది వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. గణపతి నవరాత్రుల్లో ప్రతిరోజూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు.

ప్రతిరోజూ సాయంత్రం ప్రత్యేక పూజలు

ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ సాయంత్రం 7.30 గంటలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చి గణనాథుడిని దర్శించుకుని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు నందు, అశ్విత్, రోహిత్, రిత్విక్, డాక్టర్ క్రాంతి కుమార్, కళ్యాణ్, చంగల్ రెడ్డి, జి. ప్రసాద్, లక్ష్మీనారాయణ, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మహిళా సభ్యులు మంజుల, లక్ష్మి, అన్నపూర్ణ, సుభాషిణి, సునీత, కరుణ తదితరులు పూజా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. ఉత్సవాల నిర్వహణకు సహకరిస్తున్న కాలనీవాసులు, మహిళలు, యువత, కమిటీ సభ్యులు, యువజన సంఘం సభ్యులందరికీ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు. భక్తుల సహకారంతో నవరాత్రి ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. “విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఉండాలి. భక్తులంతా అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలి” అని నిర్వాహకులు ఆకాంక్షించారు.

ప్రజాసేవలో నిరంతరం ముందుండే చిమ్ముల గోవర్ధన్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కొమ్ము శీను.

తెలుగు జ్యోతి దినపత్రిక సెప్టెంబర్ 15 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా ,గుమ్మడిదల ఈ మధ్యనే జన్మదినం జరుపుకున్న చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు(సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్) ను కలిసిన అనంతారం సర్పంచ్ కొమ్ము శీను. చిమ్ముల గోవర్ధన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో జన్మ ఘనంగా సన్మానించారు. కొమ్ము శీను మాట్లాడుతూ మీరు నిరంతరం ప్రజాసేవలో ముందుండే మీ పైన భగవంతుడి ఆశీస్సులు, దీవెనలు, మీ పైన ఉంచాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను అన్నారు. మీరు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను అన్నారు. ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నాను అన్నారు.

ప్రజా సమస్యలపై డిప్యూటీ కమిషనర్ ను వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు

సమస్యలను వెంటనే పరిష్కరించాలన్న రచ్చ చక్రధర్

నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి సెప్టెంబర్ 15

నిజాంపేట్ సర్కిల్ బీజేపీ నాయకులు ఆదివారం చేపట్టిన జన బాట ద్వారా ప్రజల నుంచి స్వీకరించిన సమస్యలను సోమవారం డిప్యూటీ కమిషనర్ షాబిర్ అలీ ని కలిసి వినతి పత్రం అందజేసిన జిల్లా బిజెపి అధికార ప్రతినిధి రచ్చ చక్రధర్. వారు మాట్లాడుతూ ఆదివారం నాడు చేపట్టిన జనం బాట లో వచ్చిన రోడ్లు, డ్రైనేజీ, మ్యాన్‌హోళ్లు, చెత్త సేకరణ, మంచినీటి సమస్య, అనవసర స్పీడ్ బ్రేకర్ల వంటి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాంఅని సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిప్యూటీ కమిషనర్ను కోరామని దానికి వారు స్పందించి వారం రోజుల్లో సమస్యలపై అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కారం కావడం మా లక్ష్యంమని హామీ అమలయ్యే వరకు జనం బాట కార్యక్రమం కొనసాగుతుందన్నారు. వారం రోజుల్లో సమస్యలపై అధికారులు పరిష్కారం చేయకపోతే, ప్రజల తరపున బీజేపీ ఆధ్వర్యంలో తదుపరి కార్యాచరణకు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గజ్జెల్లి సంతోష్, బాబు చౌదరి, సత్య నారాయణ, ఉమా మహేష్, అలాగే కాలనీ వాసులు మేకల నగేష్, శ్రీనివాస్, మస్తాన్, సాయిరాట్, రంగారావు తదితరులు పాల్గొన్నారు..

ఘనంగా మాజీ కార్పొరేటర్ ఆగం రాజు ముదిరాజ్ జన్మదిన వేడుకలు

ఆగం రాజు ముదిరాజ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిఆర్ఎస్ నాయకులు

నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి సెప్టెంబర్ 15

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నిజాంపేట్ సర్కిల్ 274 డివిజన్ ఎన్ఎంసి మాజీ కార్పొరేటర్ ఆగం రాజు జన్మదిన వేడుకలు వారి కార్యాలయం దగ్గర ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నిజాంపేట్ సర్కిల్ మాజీ కో ఆప్షన్ మెంబర్ సయ్యద్ సలీం ,బి ఆర్ ఎస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ సాంబశివరెడ్డి ,మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ , కెసిఆర్ వీరాభిమాను సంఘం అధ్యక్షులు జలగం చంద్రయ్య బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దూసకంటి వెంకటేష్ రామరాజు వారిని కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

మీర్‌పేట్ మున్సిపాలిటీలో విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా వేడుకలు

మహేశ్వరం: మహేశ్వరం నియోజకవర్గం మీర్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలోని విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో గణనాథుని తొలి రోజు పూజా కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో గణపతిని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు ప్రభాకర చారితో పాటు సంఘం సభ్యులందరూ పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు గణనాథుని సేవలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు ప్రభాకర చారి మాట్లాడుతూ.. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో సంఘ సభ్యులు, వారి కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. గణేష్ ఉత్సవాలను సంఘ సభ్యులందరి సహకారంతో ఐకమత్యంగా, భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు.

మోదీ మళ్లీ రాజీపడ్డారు

దేశవ్యాప్తంగా విస్తృతంగా వినియోగిస్తున్న యూపీఐ చెల్లింపులపై కేంద్రం తాజాగా జారీ చేసిన నోటిఫికేషన్‌పై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు గుప్పించింది. ఈ లావాదేవీలపై చార్జీలు విధించేందుకు మార్గం సుగమం చేస్తోందంటూ లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. రూ.2 వేలకుపైబడిన వ్యాపారి యూపీఐ లావాదేవీలపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) విధించే అవకాశం కల్పించడం ద్వారా జీరో-చార్జీ విధానాన్ని నీరుగార్చే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ఈ వ్యవహారాన్ని అమెరికా చెల్లింపు సంస్థల ఒత్తిడితో ముడిపెట్టిన ఆయన, ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి అమెరికా ఒత్తిడికి లొంగిపోయారని ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. ‘యూపీఐ లావాదేవీలపై ఫీజులు విధించేందుకు ప్రభుత్వం నిశ్శబ్దంగా మార్గం సుగమం చేస్తోంది. రూ.2 వేలకుపైబడిన వ్యాపార సంబంధిత యూపీఐ లావాదేవీలపై భవిష్యత్తులో ఎండీఆర్ విధించే అవకాశం ఉంది.

తిరుమల శ్రీవారి ప్రసాదాన్ని చిమ్ముల గోవర్ధన్ రెడ్డికి అందజేసిన జిన్నారం మోహన్.

తెలుగు జ్యోతి దినపత్రిక సెప్టెంబర్ 15 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా, జిన్నారం మోహన్ తిరుమల తిరుపతి దేవస్థానం దర్శనం చేసుకొని తిరుమల శ్రీవారి ప్రసాదాన్ని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సి జి ఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డికి అందజేశారు. జిన్నారం మోహన్ ప్రసాదాన్ని అందజేసి చిమ్ముల గోవర్ధన్ రెడ్డి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు (సీ జీ ఆర్ ట్రస్ట్))చైర్మన్) గుమ్మడిదల, జిన్నారం, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు తీర్చడంలో, ప్రజలకు సహాయ సహకారాలు అందించడంలో సిజిఆర్ ట్రస్టు ద్వారా ఎన్నో సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కాబట్టి నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటున్న మీకు తిరుమల తిరుపతి శ్రీవారి ఆశీస్సులు మీపైన మీ కుటుంబ సభ్యుల పైన ఉండాలని జిన్నారం మోహన్ భగవంతుని కోరుకున్నారు.

22ఏ అక్రమాలపై న్యాయ విచారణ జరపాలి

ప్రజల ఆస్తులను నిషేధిత జాబితాలో పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారు. 30 శాతం కమీషన్ల కోసం చిల్లర ప్రయత్నాలు మానుకోవాలి. బేషరతుగా క్షమాపణ చెప్పి కాలనీలు, అపార్ట్‌మెంట్లు, ఇళ్లను జాబితా నుంచి తొలగించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు.ఎన్నికల ప్రచారం చూడండి

ఢిల్లీలో పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వెళ్లిన కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. ధరణి రక్షణ కవచం.. ఇప్పుడు 'భూభారతి కాదు.. భూ హారతి' అసైన్డ్ భూములపై ఇచ్చిన హామీ మేరకు ఎస్సీ, ఎస్టీలకు యాజమాన్య హక్కులు కల్పించాలన్నారు. ప్రభుత్వం చేసిన తప్పులకు ప్రజలు శిక్ష అనుభవిస్తున్నారు. రెండేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది.. అన్ని అక్రమాలు వెలుగులోకి తెస్తాం.

22ఏ కింద లక్షల ఎకరాలను నిషేధిత జాబితాలో చేర్చి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ప్రజల ఆస్తులను నిషేధిత జాబితాలో పెట్టి దోపిడీకి పాల్పడుతున్నారని, 30 శాతం కమిషన్ల కోసం చేస్తున్న చిల్లర ప్రయత్నాలను ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. 22ఏ అంశంపై అసెంబ్లీలో ప్రభుత్వం సరైన సమాధానం ఇస్తుందని ఆశించామని, అయితే రెవెన్యూ మంత్రి కేవలం 'సారీ'తో సరిపెట్టారని కేటీఆర్ అన్నారు. 'తప్పు చేసింది అధికారులు కాదు.. ప్రభుత్వమే. ప్రజల సమస్యలను పరిష్కరించకుండా అధికారులపై నెపం నెట్టడం సరికాదు' అని అన్నారు.ప్రభుత్వ నిర్ణయాలు తెలుసుకోండి

ప్రజలు తమ కష్టార్జితంతో కొనుగోలు చేసిన కాలనీలు, అపార్ట్‌మెంట్లు, ఇళ్లను నిషేధిత జాబితాలో చేర్చినట్లయితే వాటిని బేషరతుగా తొలగించి, బాధితులకు ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

ధరణి రక్షణ కవచం..

ధరణి వ్యవస్థ ప్రజల ఆస్తులకు రక్షణ కవచంలా ఉండేదని

కేటీఆర్ పేర్కొన్నారు. యజమాని వేలిముద్ర లేకుండా ఆస్తి బదిలీ చేయడం సాధ్యం కాని విధంగా భద్రత ఉండేదన్నారు. ప్రస్తుతం యజమానులకు తెలియకుండానే రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని, ఆస్తులు నిషేధిత జాబితాలోకి వెళు ్తున్నాయని ఆరోపించారు. 'ఇది భూభారతి కాదు.. భూ హారతి' అని వ్యాఖ్యానించారు. అన్ని అడ్డగోలు చర్యలను నిలిపివేసి, ప్రజల యాజమాన్య హక్కులను రక్షణ కల్పించేలా యథాతథ పరిస్థితిని పునరుద్ధరించాలని కోరారు.

అసైన్డ్ భూములపై హామీ నిలబెట్టుకోవాలి..

అసైన్డ్ భూముల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని ఇచ్చిన హామీని ఇప్పుడు అమలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీలకు చెందిన అసైన్డ్ భూములను రెగ్యులరైజ్ చేసి, వారికి యాజమాన్య హక్కులు కల్పించాలని అన్నారు.రాజకీయ వార్తలు చదవండి

అసైన్డ్ భూములకు పట్టాలిచ్చే పేరుతో ముందుగానే ఒప్పందాలు జరుగుతున్నాయన్న అనుమానాలు ఉన్నాయని కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వం తీసుకునే ప్రతి పథకం వెనుక అక్రమాలు ఉన్నాయన్న తమ ఆరోపణలు భవిష్యత్తులో వెలుగులోకి వస్తాయని అన్నారు. 'రెండేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది. తప్పు చేసిన వారిని వదిలిపెట్టం' అని పేర్కొన్నారు.ల ప్రధాన ప్రతిపక్షాన్ని సభ నుంచి బయటకు పంపారుప్రజాస్వామ్యంలో ప్రధాన ప్రతిపక్షంగా నిరసన తెలిపే హక్కు తమకుందని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ సభ్యులు అనని మాటలను అంటగట్టి, సభ నుంచి బయటకు పంపారని ఆరోపించారు. ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన అంశాల నుంచి తప్పించుకునేందుకే తమను సస్పెండ్ చేసిందన్నారు. 'సస్పెండ్ చేసినప్పటికీ మేము ప్రజల్లోనే ఉన్నాం. ప్రజా సమస్యలను ఎత్తిచూపుతూనే ఉంటాం. 22ఏ అంశమైనా, ప్రజల భూముల సమస్యలైనా ప్రజల మధ్యకు తీసుకెళ్తాం' అని కేటీఆర్ అన్నారు.

22ఏ పై న్యాయ విచారణకు స్వాగతం..

22ఏ వ్యవహారంపై జ్యుడీషియల్ ఎంక్వైరీ జరిగితే అందరికీ మంచిదేనని కేటీఆర్ అన్నారు. 'తప్పు చేసింది ప్రభుత్వం.. శిక్ష అనుభవిస్తున్నది ప్రజలు' అని వ్యాఖ్యానించారు. నిషేధిత జాబితాలో ఆస్తులను చేర్చడం ద్వారా ప్రజల యాజమాన్య హక్కులను దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. ఇవాళ తప్పించుకున్నా రేపు తప్పించుకోలేరని హెచ్చరించారు. పోలీసులపై నమ్మకం లేదు.. న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామన్నారు. ప్రతిపక్ష నేత కేసీఆర్ ఇంటిపై దాడి ఘటనను ప్రస్తావిస్తూ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. తమ సిబ్బందిని పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి అక్కడే కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తల కంటే హీనంగా పనిచేస్తున్నారని విమర్శించారు.'పోలీసులను నమ్ముకుంటే న్యాయం దొరకదనే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తున్నాం. న్యాయస్థానంలో తప్పకుండా న్యాయం దొరుకుతుందని ఆశిస్తున్నాం' అని కేటీఆర్ అన్నారు.ఎన్నికల ప్రచారం చూడండి కామన్ సివిల్ కోడ్‌పై ఇప్పుడే నిర్ణయం చెప్పాల్సిన అవసరం లేదని, అలాంటి ప్రతిపాదన వచ్చినప్పుడు పార్టీ నాయకత్వంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని కేటీఆర్ తెలిపారు.

నామినేటెడ్ పోస్టులలో సోషల్ ఇంజనీరింగ్

హైదరాబాద్ : తెలంగాణలో ఏడాదిపాటు కేబినెట్ విస్తరణ అంశం హాట్ టాపిక్‌గా ఉండేది. ఈ క్రమంలో మహమ్మద్, అజారుద్దీన్, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరిలను కొన్ని నెలల కిందట మంత్రి పదవులు వరించాయి. అయినా మరో ముగ్గురికి కేబినెట్ బెర్త్ ఇవ్వడానికి అవకాశం ఉండటంతో తెలంగాణలో కాంగ్రెస్ నేతలు తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు ప్రయత్నాలు చేస్తుంటారు. తాజాగా మంత్రి కొండా సురేఖను కేబినెట్ నుంచి బర్తరఫ్ చేశారు. ఈ క్రమంలో నామినేటెడ్ పదవుల భర్తీ అంశం తెరపైకి వచ్చింది.తెలంగాణలో ఖాళీగా ఉన్న నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కసరత్తు చేస్తోంది. సెప్టెంబర్ నెలాఖరు నాటికి సుమారు 50 కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్ల పదవులను భర్తీ చేయాలని కాంగ్రెస్ అధిష్ఠానం భావిస్తోంది. ఈ మేరకు సిద్ధం చేసిన అభ్యర్థుల జాబితాను సీఎం రేవంత్‌రెడ్డితో పాటు ఏఐసీసీ రాష్ట్ర ఇంఛార్జి మీనాక్షి నటరాజన్‌కు పంపనున్నారు. వారి నుంచి ఆమోదం లభిస్తే అధికారిక ప్రకటన వెలువడనుందని తెలిసిందే. 2024 జులైలో రెండేళ్ల పదవీకాలంతో నియమితులైన పలువురు నేతల పదవీకాలం ఈ ఏడాది జులైతో ముగియగా, మరికొందరికి అవకాశాలు కల్పించారు. అయితే పదవులు పొందిన కొందరు నాయకులు పార్టీ కార్యక్రమాల్లో క్రియాశీలకంగా వ్యవహరించడం లేదని పీసీసీ అంతర్గత సమీక్షలో అసంతృప్తి వ్యక్తమైనట్లు తెలుస్తోంది. ఇలాంటి వారికి మళ్లీ అవకాశం ఇవ్వకూడదని, పార్టీని బలోపేతం చేస్తూ ప్రజల మధ్య ఉంటున్న నేతలకు ఛాన్స్ ఇచ్చేందుకు పీసీసీ, ఏఐసీసీ కీలక నిర్ణయాలు తీసుకోనుంది. మరోసారి తమకే ఛాన్స్ ఇవ్వాలని ఆ నేతలు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీల ద్వారా అధిష్ఠానంపై ఒత్తిడి తెస్తున్నారు.

కానీ పార్టీ కోసం శ్రమించే వారికే పదవులు ఇవ్వాలని భావిస్తోంది.నామినేటెడ్ పదవుల భర్తీలో సామాజిక న్యాయానికి పెద్దపీట వేయాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని ఏఐసీసీ మార్గదర్శకాలు జారీ చేసింది. ఎస్సీ వర్గీకరణ అమలుతో తమ జనాభా నిష్పత్తికి అనుగుణంగా పదవులు కేటాయించాలని మాదిగ సామాజికవర్గ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ కులగణన నివేదికల ఆధారంగా గతంలో పెద్దగా ప్రాతినిధ్యం దక్కని కులాలకు ప్రాధాన్యమివ్వనున్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం శ్రమించిన నేతల జాబితాలను జిల్లా ఇన్‌ఛార్జి మంత్రుల నుంచి తెప్పించుకుని వారికి అవకాశం కల్పిస్తామని పీసీసీ వర్గాలు తెలిపాయి. కాగా, జులైలో పదవీకాలం పూర్తయిన నిర్మలా జగ్గారెడ్డి, పటేల్ రమేశ్‌రెడ్డి, శివసేనారెడ్డి, మెట్టు సాయికుమార్, ఈరవత్రి అనిల్, బెల్లయ్య నాయక్, ప్రీతం, మల్‌రెడ్డి రాంరెడ్డి, నూతి శ్రీకాంత్ వంటి వారికి మరోసారి అవకాశం ఇవ్వడంపై ప్రతిపాదనలు ఉన్నాయి. శివసేనారెడ్డికి ఎమ్మెల్సీ టికెట్ రాకపోతే కనుక తిరిగి నామినేటెడ్ పదవి కన్ఫామ్ అని పార్టీలో వినిపిస్తోంది. పలువురు నాయకులు తొలిసారి పదవులు దక్కించుకోనున్నారు.

ఫ్యూచర్ సిటీ వర్సెస్ ఫార్మా సిటీ

హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ముందుకు తీసుకెళ్తున్న భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టు ఇప్పుడు అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య తీవ్రస్థాయి రాజకీయ సమరానికి వేదికగా మారింది. అంతర్జాతీయ వేదికలపై, అమెరికా, దక్షిణ కొరియా పర్యటనల్లో గ్లోబల్ ఇన్వెస్టర్లను ఆకర్షిస్తూ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌కు ఫ్యూచర్ సిటీని మణిహారంగా మార్చేందుకు రేవంత్ తీవ్రంగా శ్రమిస్తున్నారు. అయితే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాత్రం.. ఫ్యూచర్ సిటీకి అసలు భవిష్యత్తే లేదు, బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే ఈ ప్రాజెక్టును రద్దు చేస్తాం, ఎవరూ పెట్టుబడులు పెట్టవద్దు అని ఓపెన్ వార్నింగ్ ఇవ్వడం రాష్ట్ర పారిశ్రామిక, రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలాన్ని రేపుతోంది.కేటీఆర్ విసురుతున్న ప్రధాన అస్త్రం వెనుక చట్టపరమైన సవాలు ఉంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముచ్చర్ల ప్రాంతంలో దాదాపు 14,000 ఎకరాల భూమిని హైదరాబాద్ ఫార్మా సిటీ కోసం రైతులకు పరిహారమిచ్చి సేకరించారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం.. ఒక నిర్దిష్ట ప్రభుత్వ లేదా పబ్లిక్ ప్రయోజనం కోసం సేకరించిన భూమిని, ఆ ప్రయోజనానికి వాడకుండా రియల్ ఎస్టేట్ రంగానికి లేదా ఇతర వాణిజ్య అవసరాలకు మళ్లించడం చట్టరీత్యా చెల్లదు. ఫార్మా సిటీని రద్దు చేసి, అదే భూమిలో సీఎం తన కుటుంబ సభ్యులు, అస్మదీయుల లబ్ధి కోసం ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు అనేది కేటీఆర్ చేస్తున్న ప్రధాన ఆరోపణచట్టపరమైన పాయింట్లు పక్కనబెడితే, పారిశ్రామికంగా కేటీఆర్ వ్యాఖ్యల్లో నిపుణులు కూడా కొన్ని హెచ్చరికలను గమనిస్తున్నారు. ఏదేని ఒక ప్రాజెక్టుపై కోర్టుల్లో చిక్కుముళ్ళు పడినా, భూసేకరణ చెల్లదని రైతులు కోర్టును ఆశ్రయించినా ఆ పెట్టుబడుల భవిష్యత్తు ప్రమాదంలో

పడుతుంది. ఇటీవల కేటీఆర్ తుక్కుగూడ, రావిర్యాల పరిసరాల్లో పర్యటించి, టెస్సెరాక్ట్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ వంటి సంస్థలకు తక్కువ ధరకు భూకేటాయింపులు జరిగాయని ఆరోపిస్తూ నేరుగా భూములను సందర్శించడం ద్వారా ఇన్వెస్టర్లలో అందోళన రేకెత్తించే ప్రయత్నం చేశారు. ఏ బహుళజాతి కంపెనీ అయినా స్థిరమైన విధానాలు, న్యాయపరమైన చిక్కులు లేని భూములనే కోరుకుంటుంది తప్ప, రేపు ప్రభుత్వం మారితే రద్దయ్యే ప్రాజెక్టుల్లో రూ. వందల కోట్లు పెట్టడానికి సాహసించవు. రేవంత్ రెడ్డి వైపు నుంచి చూస్తే.. హైదరాబాద్ ప్రతిష్టను ఏఐ , గ్రీన్ ఎనర్జీ, స్కిల్ యూనివర్సిటీ, ఫ్యూచర్ సిటీ వంటి గ్లోబల్ ట్రెండ్స్‌కు అనుగుణంగా రీబ్రాండ్ చేయాలనేది ఆయన వ్యూహం. ప్రదూషక ఫార్మా రంగాన్ని హైదరాబాద్ సమీపంలో కాకుండా ఔటర్ రింగ్ రోడ్డుకు అవతల క్లస్టర్లుగా విస్తరించి, ఈ విలువైన భూమిలో క్లీన్-టెక్, డిఫెన్స్, ఐటీ ఆధారిత ఫ్యూచర్ సిటీని నిర్మించడం ద్వారా నగర ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టించవచ్చని కాంగ్రెస్ భావిస్తోంది. అభివృద్ధిని చూసి తట్టుకోలేక కేటీఆర్ ప్రతికూల ప్రచారం చేస్తున్నారు అని సీఎం వర్గాలు తిప్పికొడుతున్నాయిఈ పొలిటికల్ వార్‌లో ప్రధాన నష్టం జరిగేది తెలంగాణ పారిశ్రామిక వాతావరణానికే అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో ఏపీలో అమరావతి ప్రాజెక్టు విషయంలోనూ ఇలాగే ప్రభుత్వం మారినప్పుడు విధానాలు మారిపోవడం వల్ల అక్కడి ప్రాజెక్టులు నిలిచిపోయి తీవ్ర ఆర్థిక నష్టం జరిగింది. ఇప్పుడు తెలంగాణలో కూడా మా ప్రభుత్వం వస్తే ఈ ఒప్పందాలను రద్దు చేస్తాం అని ప్రతిపక్షం బహిరంగంగా ప్రకటిస్తే, అది నూతన పెట్టుబడిదారుల్లో అనిశ్చితిని, అభద్రతాభావాన్ని పెంచుతుంది. రేవంత్ రెడ్డి కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, ఫార్మా సిటీ భూములను ఫ్యూచర్ సిటీకి మళ్లించడంలో ఉన్న న్యాయపరమైన అడ్డంకులను చట్టబద్ధంగా తొలగించుకోవాల్సిన అవసరం ఉంది. మరోవైపు, రాజకీయ విభేదాలు ఏవైనా ఉన్నప్పటికీ, రాష్ట్ర భవిష్యత్తు మరియు యువత ఉద్యోగ అవకాశాలకు సంబంధించిన 'హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్'ను దెబ్బతీసేలా నేరుగా పెట్టుబడిదారులను బెదిరించే స్థాయి వ్యాఖ్యలు చేయడం కేటీఆర్ చేసిన వ్యూహాత్మక పొరపాటనే విమర్శలు కూడా వస్తున్నాయి. ఈ రాజకీయ యుద్ధం తెలంగాణ శ్రేయస్సుకు, పెట్టుబడుల ప్రవాహానికి ఆటంకం కాకూడదని సమాజం ఆశిస్తోంది.

ఆ భవనాల పునరుద్ధరణకు సాయం చేయండి

-మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం ఉన్న ఉస్మానియా ఆసుపత్రి భవనాన్ని వారసత్వ సంపదగా తీర్చిదిద్దాలని భావిస్తున్నట్లు చెప్పారు. మూసీ నది పునరుజ్జీవం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, నైట్ ఎకానమీ కోసం తీర్చిదిద్దుతామని వివరించారు.

30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నాం

డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నామని తప్పకుండా హాజరు కావాలని ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. 100కు పైగా దేశాల ప్రతినిధులు సదస్సుకు హాజరవుతారని చెప్పారు. 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నట్లు రేవంత్ రెడ్డి చెప్పారు. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని, నెట్-జీరో సిటీగా ఉండబోతుందని పేర్కొన్నారు.

15 వేల ఎకరాల్లో గ్రీన్ జోన్ ఏర్పాటు చేస్తున్నాం

రాజీవ్ గాంధీ ఎయిర్‌పోర్టుకు 20 నిమిషాల దూరంలో ఫ్యూచర్ సిటీ ఉంటుందని రేవంత్ రెడ్డి వెల్లడించారు. సింగపూర్‌కు చెందిన కంపెనీ ఫ్యూచర్ సిటీ మాస్టర్ ప్లాన్‌ను రూపొందిస్తోందని తెలిపారు. ఫ్యూచర్ సిటీలో 15 వేల ఎకరాల్లో గ్రీన్ జోన్ ఏర్పాటు చేస్తున్నామని, అమెజాన్ వంటి సంస్థలు ఇప్పటికే తమ కార్యకలాపాలను ప్రారంభించినట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రిన్స్ రహీమ్ అగాఖాన్-5కు వివరించారు.

22-ఏ నిషేధిత భూముల జాబితాపై ప్రభుత్వం కసరత్తు

-మొదటిపేజీ తరువాయి

మార్గాలపై మంత్రులతో సీఎం చర్చించినట్లు సమాచారం. అదేవిధంగా భూముల రిజిస్ట్రేషన్ల విషయంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలపైనా సమాలోచనలు చేసినట్లు సమాచారం. నేటి అసెంబ్లీ చర్చలో ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని వెల్లడించేలా ఇప్పటికే వివిధ శాఖల నుంచి అందిన సమాచారం, 22-ఏ భూములకు సంబంధించిన వివరాలను సీఎం రేవంత్‌రెడ్డి పరిశీలించారు. మంత్రుల నుంచి సలహాలు, సూచనలు తీసుకుంటూ అసెంబ్లీలో ఇవ్వాల్సిన సమాధానంపై తుది కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తం మీద 22-ఏ నిషేధిత భూముల జాబితా ప్రక్షాళన, భూ యజమానుల సమస్యల పరిష్కారం, రిజిస్ట్రేషన్లకు ఎదురవుతున్న ఇబ్బందులను తొలగించే అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించింది.

గతంలో 22ఏ భూముల విషయంలో జరిగిన పరిణామాలు, ప్రస్తుతం ఉన్న సమస్యలు, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సభలో వివరించే అవకాశం ఉంది. అదే విధంగా అసెంబ్లీలో 22ఏ అంశాన్ని ఎలా ప్రస్తావించాలి, ప్రతిపక్షాల విమర్శలకు ఏ విధంగా సమాధానం ఇవ్వాలనే దానిపైనా మంత్రులతో చర్చించినట్లు తెలుస్తోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చోటుచేసుకున్న భూ అక్రమాల అంశాన్ని కూడా రేపు సభలో ప్రస్తావించాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నట్లు తెలుస్తోంది. 22ఏ భూముల వ్యవహారంలో అసలు సమస్యకు కారణాలేంటి? గతంలో భూముల కేటాయింపులు, రిజిస్ట్రేషన్లు ఎలా జరిగాయి? ఎవరి హయాంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నారు? అనే అంశాలను సభా వేదికగా సీఎం వివరించే అవకాశం ఉంది.

మొత్తంగా 22ఏ భూముల అంశంపై నేటి అసెంబ్లీ చర్చకు ముందే రేవంత్ రెడ్డి మంత్రులతో కసరత్తు చేసినట్లు సమాచారం. ఒకవైపు ప్రభుత్వ నిర్ణయంపై స్పష్టత ఇవ్వడంతోపాటు, మరోవైపు నిజంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న సామాన్యులకు వెసులుబాటు కల్పించేలా పరిష్కార మార్గాలను అన్వేషించినట్లు తెలుస్తోంది.

గులాబీ వైపు..దానం చూపు

హైదరాబాద్ : హైదరాబాద్ రాజకీయాల్లో సీనియర్ నాయకుడు, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యవహార శైలి ఇప్పుడు కాంగ్రెస్, బీఆర్ఎస్ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ కండువా కప్పుకున్న దానం, గడిచిన కొన్ని రోజులుగా అధికార కాంగ్రెస్ ప్రభుత్వంపైనే బహిరంగంగా అసంతృప్తి వెళ్లగక్కుతున్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక డ్రా కార్యక్రమంలో తనకు కనీసం సమాచారం ఇవ్వలేదని ప్రోటోకాల్ రచ్చ చేయడం, అసెంబ్లీ సాక్షిగా తన స్నేహితుడు పరిశ్రమ పెట్టడానికి ముందుకొచ్చినా ప్రభుత్వం స్పందించడం లేదని మండిపడటం రాజకీయ వర్గాలను తీవ్ర ఆశ్చర్యానికి గురిచేసింది. దీనికి తోడు మాజీ సీఎం కేసీఆర్ పాలనను, అయన విజన్‌ను పొగుడుతూ కామెంట్లు చేయడం చూస్తుంటే.. దానం నాగేందర్ కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పి మళ్లీ బీఆర్ఎస్‌లోకి వెళ్లేందుకు గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటున్నారనే ప్రచారం జోరందుకుంది.కాంగ్రెస్‌లో చేరి తనకు దక్కిందేమీ లేదనే తీవ్ర తీవ్ర నైరాశ్యంలో దానం ఉన్నట్లు ఆయన సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన తర్వాత, ఆయనకు మంత్రివర్గంలో చోటు దక్కుతుందనే ప్రచారం జరిగింది. అయితే డిగ్రేడ్ ఇమేజ్, పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు ముప్పు కత్తిలా వేలాడుతుండటం, హైదరాబాద్ కాంగ్రెస్ రాజకీయాల్లో సొంత పార్టీ నేతల నుంచే వస్తున్న ఆధిపత్య పోరుతో దానం తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. కాంగ్రెస్‌లో ఉండి సాధించేది ఏమీ లేకపోగా, నియోజకవర్గంలోనూ పట్టు కోల్పోయే ప్రమాదం ఉందనే భావనతోనే ఆయన తిరిగి పాత గూటికి వెళ్లేందుకు సంకేతాలు ఇస్తున్నారనే విశ్లేషణలు ఉన్నాయి.

అయితే, ఇక్కడ అసలైన ట్విస్ట్ ఏంటంటే.. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దానం నాగేందర్‌ను మళ్లీ పార్టీలోకి ఆహ్వానిస్తారా లేదా అనేది? 2023 ఎన్నికల తర్వాత పార్టీ మారిన ఎమ్మెల్యేలలో దానం నాగేందర్ మొదటి వరుసలో ఉన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఒకలా, ప్రతిపక్షంలోకి వెళ్లగానే మరోలా మారిన నేతలను తిరిగి చేర్చుకుంటే పార్టీ క్యాడర్‌కు ఎలాంటి సంకేతాలు వెళ్తాయనే ఆలోచన బీఆర్ఎస్ అధిష్ఠానంలో ఉంది. దానం లాయలిటీ పై కేసీఆర్‌కు ఏమాత్రం గురి లేకపోతే, ఆయనను కనీసం ఫార్మ్‌హౌస్‌లోకి కూడా రానివ్వరనే అభిప్రాయం ఉంది.మరో కోణంలో చూస్తే బీఆర్ఎస్‌కు హైదరాబాద్‌లో బలమైన మాస్ లీడర్ల అవసరం ఉంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో దానం నాగేందర్‌కు దశాబ్దాలుగా సొంత క్యాడర్ ఉంది. నగరంలో బీఆర్ఎస్ బలాన్ని నిలబెట్టుకోవడానికి, బిసి సామాజిక వర్గానికి చెందిన సీనియర్ నేతగా దానం సేవలు ఉపయోగపడతాయని గులాబీ దళం భావిస్తే ఆయనకు తలుపులు తెరిచే అవకాశాలు లేకపోలేదు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిఫెన్స్‌లో పడేయడానికి దానం లాంటి నేత తిరుగుబాట పట్టడం బీఆర్ఎస్‌కు రాజకీయంగా పెద్ద విజయం అవుతుంది. ఖైరతాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ద్వితీయ శ్రేణి నాయకత్వం కూడా ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తోంది. ఒకవేళ దానం మళ్లీ పార్టీలోకి వస్తే, ఇన్నాళ్లూ ఆయనను విమర్శించిన స్థానిక బీఆర్ఎస్ నేతలు ఆయనతో కలసి పనిచేస్తారా అనేది మరో సవాలు. కాంగ్రెస్‌లో ఇమడలేక, ప్రభుత్వ తీరుపై అసహనంతో ఉన్న దానం నాగేందర్ బీఆర్ఎస్ వైపు వంగి చూడటం హైదరాబాద్ రాజకీయాల్లో పెద్ద ప్రకంపనలు సృష్టిస్తోంది. కేసీఆర్ మనసు కరిగి దానంకు గ్రీన్ సిగ్నల్ ఇస్తారా లేక నమ్మకం లేని నేత అని పక్కన పెడతారా అనేది మరికొద్ది రోజుల్లో తేలనుంది.

చేగూర్ వినాయక మండపం వద్ద ఘనంగా అన్నదానం

నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ

షాద్ నగర్ ప్రతినిధి సెప్టెంబర్ 15

(తెలుగు జ్యోతి న్యూస్):

నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వినాయక మండపం ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వినాయకుని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు.ఈ కార్యక్రమంలో చేగుర్ మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విట్టల్, బండోనిగూడ గ్రామ సర్పంచ్ జెట్ట కుమార్ కుర్మా, వెంకమ్మగూడ గ్రామ సర్పంచ్ గొర్ల పల్లి అశోక్, మండల ఉప సర్పంచ్, సంఘం అధ్యక్షుడు ఆవుల మంద శివశంకర్, రేషన్ డీలర్ ఎం. శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యులు విఘ్నేశ్వర శ్రీనివాస్ గౌడ్, గునుగుర్తి రాజశేఖర్, సురేష్, టిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు బంటారం మల్లేష్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు తుగ్గుడం రవి, ఎస్ శేఖర్ గౌడ్, మరియు బంటారం కుమార్ గౌడ్, ఎస్ జంగయ్య, గారెల జంగయ్య, పెట్రోల్ బంక్ రమేష్, రిపోర్టర్ బంటారం బాల్రాజ్ గౌడ్, బంటారం ప్రదీప్ గౌడ్, టి సుమన్, బి రాజు గౌడ్, టి అఖిల్, కార్తీక్, మరికల్ నరేష్ గౌడ్, శ్రీను యాదవ్, వడ్డే శ్రీను, వెంకట్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులుగా బచ్చు రాము.

వనపర్తి : భారతీయ జనతా పార్టీ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులుగా బచ్చు రాము ని నియమించడం జరిగింది. వనపర్తి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా రేషన్ డీలర్ల జిల్లా అధ్యక్షుడు బచ్చు రాము జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు నియమింపడం జరిగిందిఈరోజు వనపర్తి జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ బచ్చు రాము కి నియామక పత్రాన్ని అందజేసి, జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించారు. బచ్చు రాము వనపర్తికి ఎన్నో సేవా కార్యక్రమం చేసినందుకు డాక్టరేట్ అవార్డు మరియు సినీ ఫీల్డ్ నుంచి విజేత బుస్సా అవార్డు అందుకోవడం జరిగింది బచ్చు రాము చేసిన ఎన్నో కార్యక్రమాలు1) వనపర్తి ఆర్టీసీ బస్టాండులో మహిళలకు ఉచిత టాయిలెట్స్ కట్టించిన ఘనత బచ్చు రాముదే2) జిల్లాను పర్యాటక కేంద్రంగా ప్రకటించి వనపర్తి నీ రాష్ట్ర వ్యాప్తంగా చరిత్రలో మిగులుతుందని ఎన్నోదపాలుగా జిల్లా కలెక్టర్ కి ఎమ్మెల్యే తూడిమేగా రెడ్డి కి మాజీ మినిస్టర్ నిరంజన్ రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది పర్యాటక కింద ప్రకటిస్తే దాదాపు400 కుటుంబాలు జీవనోపాధి దొరుకుతుందని ప్రకటించాలని బచ్చు రాము వినతి పత్రం ఇవ్వడం జరిగింది 3) వనపర్తి పాత బస్టాండు వెలుగులోకి తేవడం రాష్ట్ర ఆర్టీసీ జనరల్ మేనేజర్ సజ్జనార్ కి వినతిపత్రం ఇచ్చి బస్టాండులో కీలకపాత్ర పోషించిన బచ్చురాము దే ఘనత 4) వనపర్తి లో హిందూ స్మశాన వాటిక కొరకు ఎన్నోసార్లు కలెక్టర్ గారికి మినిస్టర్ కి ఎమ్మెల్యే తూడిమెగా రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది 5) అతి భయంకరమైన కరోనా సమయంలో దాదాపు పది రోజులు మున్సిపల్ కార్మికులకు మరియు పోలీస్ సిబ్బందికి ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన ప్రజలకు అల్పాహారం ఇవ్వడం జరిగింది6) మున్సిపల్ కార్మికులకు రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి చేతుల మీదుగా దాదాపు లక్షల రూపాయలు పెట్టి వారికి మహిళలకు చీరలు మగవారికి ప్యాంటు షర్టు ఇవ్వడం జరిగిందిఎన్నో సేవా కార్యక్రమంలో మరియు ప్రజల కొరకు ఎన్నో ఉద్యమాలు చేసి సాధించిన బచ్చు రాము కి ఇంకా ఉన్నత పదవులు రావాలని కోరుకుంటూఈ సందర్భంగా శ్రీ బచ్చు రాము గారికి హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తూ, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. శ్రీశైలం, రాష్ట్ర నాయకులు చిత్తారి ప్రభాకర్, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు ఏ. సీతారాములు, ఆర్యవైశ్య యువజన సంఘం బచ్చు వెంకటేష్ సీనియర్ నాయకులు శ్రీను, పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి యం. రాయన్న పాల్గొన్నారు

ప్రథమ పూజిత విఘ్నేశ్వరుడిని దర్శించుకున్న మాజీ మంత్రి. అత్యంత భక్తిశ్రద్ధలతో పట్టణ మహా గణపతి పూజ.

వనపర్తి వినాయక చవితి సందర్భంగా మాజీ మంత్రి సింగి రెడ్డి నిరంజన్ రెడ్డి పాలిటెక్నిక్ ముందు అత్యంత ప్రతిష్టా త్మకంగా కొలువుదీరిన మహా గణపతి పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ విఘ్నాలు తొలిగించే విఘ్నేశ్వ రుడు కలియుగములో ప్రథమ పూజితుడిగా ప్రసిద్ధికెక్కినారని అటువంటి గణపతి అశీషులతో ప్రజలలో భక్తిశ్రద్ధలు, ఐకమత్యం విలసిల్లాలని బాలగంగాధర్ తిలక్ వినాయక చవితికి శ్రీకారం చుట్టారు అని అన్నారు. వినాయక చవితి బ్రహ్మోత్సవాలు శాంతియుతంగా జరుపుకో వాలి. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, శాంతియుతంగా జరుపుకొని అంతే భక్తిశ్రద్ధలతో నిమ్మజనం చేసుకోవాలని నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. సాదర ఆహ్వా నం. పట్టణ మహాగణపతి కమిటీ సభ్యులు మాజీ కౌన్సిలర్ చీర్ల.చందర్ బృందం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ని సాదరంగా ఆహ్వానించి ఘనంగా సన్మానించి తీర్థప్రసా దాలు అందజేసి సన్మానించారు. పట్టణ మహాగణపతి కమిటీ సభ్యులు చీర్ల.చందర్ బృందం ప్రతిష్టాత్మకంగా వినాయక చవితి పండుగ నిర్వహించి మన సంస్కృతి సాంప్రదాయాలకు ఆదర్శంగా నిలిచారని అభినందించారు. లడ్డు గ్రహీతలకు సన్మానం. గత సంవత్సరం వేలం పాటలో లడ్డు దక్కించు కున్న జగదాంబ జ్యువెలరీ అధినేత సముదాన్ దంపతులను గౌరవ నిరంజన్ రెడ్డి సన్మానించి అభినందిం చారు. నిరంజన్ రెడ్డి వెంట వాకిటి.శ్రీధర్, నందిమల్ల. అశోక్, గంధం. పరంజ్యోతి,బీచుపల్లి యాదవ్, విష్ణు సాగర్, కౌన్సిల ర్. శ్రీకర్ గౌడ్,మాజీ కౌన్సిలర్స్ ఉంగ్లం. తిరుమల్, నాగన్న యాదవ్,చిట్యాల. రాము, తోట. శ్రీను. మహా గణపతి కమిటీ సభ్యులు చీర్ల.చందర్,కృష్ణ బాబు, గట్టువెంకన్న, వెంకటేష్, కొమ్ము.శ్రీనివాస్,వాకిటి.నారాయణ,తదితరులు

ఎర్రవల్లి పసుపు నీళ్ల వివాదం..

నిందితులను అరెస్ట్ చేయొద్దన్న హైకోర్టు

హైదరాబాద్ : తెలంగాణ ఎర్రవల్లి పసుపు నీళ్ల వివాదంలో తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో నిందితులను వెంటనే అరెస్టు చేయొద్దని ధర్మాసనం ఆదేశించింది. కేవలం నోటీసులు ఇచ్చి దర్యాప్తు కొనసాగించాలని పోలీసులకు స్పష్టం చేసింది.ఏడేళ్లలోపు శిక్ష పడే సెక్షన్ల కింద కేసులు నమోదైనప్పుడు నిందితులను ఎలా అరెస్టు చేస్తారని హైకోర్టు ప్రశ్నించింది. ఈ విషయంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలు స్పష్టంగా ఉన్నాయని గుర్తుచేసింది. వాటిని పక్కనపెట్టి అరెస్టులకు ఎలా వెళతారని పోలీసుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసింది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించవద్దని హెచ్చరించింది.మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్ ఉన్న ఎర్రవల్లి ప్రాంతంలో కాంగ్రెస్ నిర్వహించిన నిరసన కార్యక్రమం తర్వాత ఈ వివాదం మొదలైంది. నిరసన జరిగిన ప్రాంతాన్ని బీఆర్ఎస్ కార్యకర్తలు పసుపు నీళ్లతో శుద్ధి చేశారు. ఈ ఘటన రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసింది.ఈ వ్యవహారంపై కాంగ్రెస్ నేతలు, స్థానికుల ఫిర్యాదులతో పోలీసులు కేసు నమోదు చేశారు. వివిధ సెక్షన్ల కింద కేసులు పెట్టారు. నిందితులను అరెస్టు చేసేందుకు పోలీసులు ప్రయత్నించడంతో వారిలో కొందరు హైకోర్టును ఆశ్రయించారు.ఈ పిటిషన్‌పై మంగళవారం విచారణ జరిపిన ధర్మాసనం.. నిందితుల అరెస్టుపై స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. తదుపరి చర్యలను నిబంధనలకు అనుగుణంగా చేపట్టాలని పోలీసులను ఆదేశించింది.

నాగోల్‌లో లైవ్ మర్డర్

హైదరాబాద్ : రాజధాని హైదరాబాద్‌లో శాంతిభద్రతలపై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బండ్లగూడ ఆనంద్ నగర్ చౌరస్తా సమీపంలో జరిగిన దారుణ హత్య నగరంలో కలకలం రేపుతోంది. ఈ హత్య ఘటనకు సంబంధించిన లైవ్ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. ఇద్దరు రౌడీషీటర్ల మధ్య నడుస్తున్న పాత కక్షల నేపథ్యంలోనే ఓ గ్యాంగ్ వెంటాడి మరీ రౌడీషీటర్ పై దాడిచేతి, పదునైన వస్తువులతో పొడిచి హత్య జరిగినట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు.ఖమ్మం జిల్లా ఇల్లెందు పట్టణానికి చెందిన రౌడీషీటర్ మహమ్మద్ నహీమ్ ప్రస్తుతం బండ్లగూడ సహభావన అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్నాడు. చిన్ననాటి నుంచి కలిసి చదువుకుని, స్నేహంగా మెలిగిన మరో రౌడీషీటర్ ఉమామహేశ్వర్ అలియాస్ జేకే మహేష్ తో గొడవలు ఉన్నాయి. వీరిద్దరిపై ఇప్పటికే పలు హత్య కేసులు ఉండటంతో పాటు ఇల్లెందు పోలీస్ స్టేషన్‌లో రౌడీషీట్లు కూడా ఓపెన్ చేసినట్లు తెలుస్తోంది. సెటిల్మెంట్ల ద్వారా వచ్చిన డబ్బుల పంపిణీ విషయంలో గత 3 నెలలుగా నహీమ్, మహేష్ మధ్య తీవ్రమైన వివాదాలు నెలకొన్నాయి. ఈ వివాదాలు ముదిరి ముఠా కక్షలుగా మారాయి. ఈ ఆర్థిక తగాదాలతో నహీమ్ ను ఎలాగైనా హత్య చేయాలని మహేష్ గ్యాంగ్ ప్లాన్ చేసింది. ఈ క్రమంలో బండ్లగూడ ఆనంద్ నగర్ చౌరస్తా సమీపంలోని బార్ కు రౌడీషీటర్ నహీమ్ వెళ్లగా.. అక్కడికి వచ్చిన మహేష్, అతడి అనుచరులు కలిసి రాడ్లతో కొట్టి, పదునైన వస్తువులతో పొడిచి అంతా చూస్తుండగానే దారుణంగా హత్య చేశారు. సోమవారం రాత్రి దాదాపు 9 గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. సమాచారం అందుకున్న నాగోల్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు పరారీలో ఉన్న ప్రధాన నిందితుడు మహేష్, అతడి అనుచరుల కోసం ప్రత్యేక పోలీసు బృందాలను రంగంలోకి దింపి తీవ్రంగా గాలిస్తు న్నారు. కాగా, మల్కాజ్‌గిరి సీసీఎస్ పోలీసులు ప్రధాన నిందితుడు ఉమామహేశ్వర్‌తో పాటు మరో ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. హత్యకు ఉపయోగించిన ఆయుధాలతో పాటు, వారి వాహనాన్ని సీజ్ చేసి విచారణ చేపట్టారు

కేటీఆర్ పీఏపైదాడి నిజం కాదు

హైదరాబాద్ : నగరం నడిబొడ్డున ఉన్న సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లోకి ఏకంగా 15 మంది చొరబడి తన పీఏ మహేందర్ రెడ్డి, పీఆర్వో మహేష్‌లపై మూకుమ్మడిగా దాడి చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో రౌడీల రాజ్యం, గుండాల రాజ్యం నడుస్తోందని మండిపడ్డారు. ఈ దాడి కాంగ్రెస్ కార్యకర్తలు చేశారా లేక మఫ్టీలో ఉన్న పోలీసులకే ముసుగులు వేసి చేయించారా తేలాలంటే వెంటనే సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.రాజకీయ కక్షసాధింపుతో పెట్టిన కేసులో విచారణ పేరుతో స్టేషన్‌కు పిలిపించి, ఖాకీల సమక్షంలోనే ఈ దాడి చేయించడం వెనుక ముమ్మాటికి సీఎం రేవంత్ రెడ్డి హస్తం ఉందని కేటీఆర్ ఆరోపించారు. ఉదయమే విచారణకు రమ్మని చెప్పి రాత్రి వరకు కాలయాపన చేయడాన్ని బట్టి చూస్తే, ముందస్తు కుట్ర ప్రకారమే ఈ దుశ్చర్యకు పాల్పడ్డారని అన్నారు. హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం తమ సిబ్బందిపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని ఆదేశాలు ఉన్నప్పటికీ, కక్ష పూరితంగానే దాడులు చేస్తున్నారని మండిపడ్డారు.హోంమంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఘటనకు పూర్తి బాధ్యత వహించాలని కేటీఆర్ అన్నారు. పీఆర్వో మహేష్, పీఏ మహేందర్ రెడ్డిలకు వెంటనే తగిన రక్షణ కల్పించి మెరుగైన వైద్య చికిత్స అందించాలని, అలాగే పోలీస్ స్టేషన్ లోపల, వెలుపల ఉన్న సీసీటీవీ ఫుటేజీని తక్షణమే భద్రపరచాలని డిమాండ్ చేశారు. ఈ అరాచకానికి పాల్పడిన కాంగ్రెస్ రౌడీలను గుర్తించి కఠినంగా శిక్షించకపోతే బీఆర్ఎస్ పార్టీ ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు.సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేటీఆర్ పీఆర్వో మహేష్, పీఏ మహేందర్‌రెడ్డిలపై ఎలాంటి దాడి జరగలేదని ఖైరతాబాద్ జోన్ డిసిపి శిల్పవల్లి క్లారిటీ ఇచ్చారు. వారిపై దాడి జరిగిందంటూ సోషల్ మీడియాలో వస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని ఆమె తేల్చి చెప్పారు. ఈరోజు ఉదయం వారిపై నమోదైన కేసు విచారణలో భాగంగానే పోలీస్ స్టేషన్‌కు పిలిపించి వివరాలు నమోదు చేసినట్లు తెలిపారు.పోలీస్ స్టేషన్‌లో జరిగిన ఘటనపై డీసీపీ వివరించారు. స్థానికంగా ఉండే కొందరు యువకులు వినాయక చవితి సందర్భంగా గణేష్ మండపం వద్ద డీజే ఏర్పాటు చేసుకునేందుకు అనుమతి (పర్మిషన్) కోరుతూ సాయంత్రం వేళ పీఎస్‌కు వచ్చారు. అయితే డీజేకు అనుమతి నిరాకరిస్తూ సైఫాబాద్ సీఐ వారితో కొద్దిగా దురుసుగా మాట్లాడారు. ఆ సమయంలో అక్కడే ఉన్న కేటీఆర్ పీఆర్వోను ఆ యువకుల్లో ఒకరు గుర్తించి.. అసెంబ్లీ వద్ద న్యూసెన్స్ చేసిన వాళ్లనేమో పీఎస్‌లో మర్యాదగా కూర్చోబెట్టి మాట్లాడతారు, మాకేమో పర్మిషన్ ఇవ్వరా అని వారితో వాగ్వాదానికి దిగినట్లు తెలిపారు. వెంటనే స్పందించిన సీఐ అలా మాట్లాడకూడదని ఆ యువకులను వారించడంతో వారు అక్కడి నుంచి వెళ్లిపోయారని ఖైరతాబాద్ డీసీపీ శిల్పవల్లి తెలిపారు. పోలీస్ స్టేషన్‌లోని సీసీటీవీ కెమెరాల ఫుటేజీని సమగ్రంగా పరిశీలించామని, ఎలాంటి భౌతిక దాడి జరగలేదని ఆమె స్పష్టం చేశారు. అయితే ఈ ఘటనపై బీఆర్ఎస్ నేతలు దాడి జరిగిందంటూ ఫిర్యాదు చేశారని, దానిపై విచారణ జరుపుతున్నామని ఆమె తెలిపారు.

ఆసిఫాబాద్ నియోజకవర్గంలో పర్యటించిన కోవ లక్ష్మి

ఆసిఫాబాద్ : ఆసిఫాబాద్ నియోజకవర్గ పరిధిలోని నార్నూర్, గాదిగూడ మండలాల అభివృద్ధికి మరియు స్థానిక సమస్యల పరిష్కారానికి అధికారులు పూర్తిస్థాయిలో సహకరించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి కోరారు. ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షాతో కలిసి ఆమె సోమవారం నార్నూర్ మండలంలోని జామాడ, బలాన్‌పూర్ గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లు, పంచాయతీ భవనాలను ఎమ్మెల్యే, కలెక్టర్ ప్రారంభించారు. మండలాల్లోని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్‌కు ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. 'భూ భారతి' కార్యక్రమంలో భాగంగా అర్హులైన రైతులకు కోవ లక్ష్మి భూ హక్కు పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి మాట్లాడుతూ... నార్నూర్, గాదిగూడ మండలాల్లో నెలకొన్న ప్రజల సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మెస్రం చందుర్ షావ్, తహసీల్దార్ జాడి రాజాలింగం, డీఎల్‌పీఓ ప్రభాకర్, ఎంపీడీవో పుల్లారావు, ఆర్డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాస్, వ్యవసాయ అధికారి ఆకాశ్, సీడీపీఓ శారద, ఎంఈఓ మనోహర్ తదితరులతో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223